




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNES DAY 30TH JULY 2025 EDITOR: SHAIK.YACOOB PASHA PAGES: 12 VOLUME: 08 ISSUE: 124 COST: 3/- TELANGANA

బుధవారం 30 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 124 వెల : రూ.3/- తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పాక్ దాడిలో అనాథలైన 22మంది చిన్నారులను దత్తత తీసుకోనున్న రాహుల్



# సిందూర్ శపథాన్ని నెరవేర్చాం..

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని, ఈ విజయానికి సంకేతంగా పార్లమెంటులో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 140 కోట్ల మంది భారతీయులు తనపై నమ్మకం ఉంచారని, సిందూర్ శపథాన్ని నెరవేర్చామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి ఘటనపై లోక్‌సభలో రెండోరోజైన మంగళవారం నాడు జరిగిన చర్చలో ప్రధాని మోదీ మాట్లాడారు. భారత సేనల శౌర్య, ప్రతాపాలు, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసినందుకు, ఉగ్రవాదులను మట్టుబెట్టినందుకు పార్లమెంటులో ఈ వియోత్సవాలు చేసుకుంటున్నామని చెప్పారు.

త్రివిధ దళాలకు సంపూర్ణ స్వేచ్ఛనిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టేందుకే పహల్గాం దాడి జరిగిందని చెప్పారు.



## ఏం చేసినా.. కవితను
# బీసీలు నమ్మరు

### కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం
### టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్




**హైదరాబాద్, జూలై 29 :** పదేళ్లు అధికారంలో ఉండి, ఏనాడూ బీసీల గురించి మాట్లాడని కవిత.. ఇప్పుడు బీసీల పట్ల ఎంత ప్రేమ ఒలకబోసినా ఎవరూ నమ్మరని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లులను ఆమోదించడమే కాకుండా, వచ్చే స్థానిక ఎన్నికల్లోనే బీసీ రిజర్వేషన్‌ను అమలు చేసేందుకు ఆర్డినెన్స్‌ను రూపొందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. ఎవరెన్ని చెప్పినా కాంగ్రెసతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని

## పాక్‌తో పోరాడే సంకల్పమే మీకు లేదు

### బలగాల చేతులు కట్టేసి ఆపరేషన్ సిందూర్‌లోకి దించారు
### 1971 యుద్ధంతో పోలికా?
### అమెరికా ఒత్తిడి తెచ్చినా ఇందిర డోంట్ కేర్ అన్నారు: రాహుల్
### బలగాల చేతులు కట్టేసి ఆపరేషన్ సిందూర్‌లోకి దించారు
### అందుకే కొన్ని విమానాలను మనం కోల్పోవాల్సి వచ్చింది: రాహుల్

న్యూఢిల్లీ, జూలై 29: పెహల్గాం ఉగ్రదాడి ఘటనకు ప్రతీకారంగా పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పేందుకు మనదేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన తీరును కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఆక్షేపించారు. పాకిస్థాన్‌తో పోరాటం చేసేందుకు ప్రభుత్వానికి రాజకీయ సంకల్ప బలమే లేకుండాపోయిందని విమర్శించారు. సాయుధ బలగాల చేతులను కట్టేసి, పాక్‌పై దాడికి దిగాలని ఆదేశించారని దుయ్యబట్టారు. భారత్-పాక్ మధ్య సంఘర్షణను నివారించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే ప్రకటిస్తున్నప్పటికీ ఆయన చెబుతోంది అబద్ధం అని ప్రధాని మోదీ ఎందుకు చెప్పలేకపోతున్నారు?



## కాలుష్య నివారణకు సీఎం కార్యాచరణ..

### మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి
### 25 ఏళ్ల అవసరాల దృష్ట్యా నగర ప్రణాళికలు..
### పర్యాటక ఆకర్షణగా అభివృద్ధి
### ప్రణాళికాబద్ధమైన నగర అభివృద్ధికి నాంది పలికిన సీఎం సమీక్ష

**హైదరాబాద్, జూలై 29 :** హైదరాబాద్ కోర్ సిటీ ఏరియాలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలికి తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలను తక్షణం చేపట్టాలని స్పష్టం చేశారుపురపాలక, పట్టణాభివృద్ధి శాఖలపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో పాతబస్తీ మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, మిరాలం ట్యాంక్ ప్రాంత పర్యాటక ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించారు. ఇతర నగరాల అనుభవాల నుంచి



## కాంగ్రెస్‌లో పదవుల పండగ!

### వారంలోపే నామినేటెడ్ పోస్టుల భర్తీకి చాన్స్
### గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు కూడా
### నియోజకవర్గానికి రెండు చొప్పున పేర్లు
### నేడు సీఎంతో మీనాక్షి, మహేశ్ భేటీ



## కేంద్రం బీసీ బిల్లును క్లియర్ చేయాలి

### కొత్త రేషన్ కార్డులకు.. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ వర్తింపు -తాండూరులో డిప్యూటీ సీఎం భట్టి

**తాండూరు, జూలై 29 :** దశాబ్దకాలం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు లబ్ధిదారులకు రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో రూ.230 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి మంగళవారం శంకుస్థాపన



# సిందూర్ శపథాన్ని నెరవేర్చాం..

సిందూర్ ఆపమని ఏ నేతా చెప్పలేదు

ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేతా తనకు చెప్పలేదని మోదీ స్పష్టం చేశారు. మే 9న పెద్దఎత్తున దాడి జరగబోతోందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫోన్ చేశారని.. దీనికి పాక్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని జేడీ వాన్స్‌కు తెలిపినట్లు మెదీ చెప్పారు. బుల్లెట్‌కు సమాధానం బుల్లెట్‌తోనే చెబుతామని.. పాకిస్థాన్‌కు ఎవరూ సాయం చేసినా ఊరుకునేది లేదని చెప్పారు. పాకిస్థాన్ ఎలాంటి కుయుక్తులు పన్నినా మళ్లీ ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని లోక్‌సభలో మోదీ తేల్చి చెప్పారు.

పార్లమెంటులో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ హెూరాహెూరీగా సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానంగా స్పందించారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. వారు సిందూర్ మిషన్ ను నెరవేర్చారు. దేశ రక్షణ కోసం చేసిన ధైర్య సాహసానికి భారత సైన్యానికి సెల్యూట్ చెబుతున్నా" అని మోదీ అన్నారు.

ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఈ వర్షాకాల సమావేశాలు 'భారత్ విజయ్ ఉత్సవ'కు నిదర్శనమని చెప్పారు. "దేశమంతా సైనిక విజయాన్ని జరుపుకుంటోంది. టెర్రరిస్టుల ప్రధాన కేంద్రాలపై విజయవంతమైన దాడులు చేసి దేశాన్ని గర్వపడేలా చేశారు. ఈ విజయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా%ొ% దేశమంతా కలిసికట్టుగా గౌరవించాలి," అని సూచించారు.

ఆపరేషన్ సిందూర్‌ను కేవలం 22 నిమిషాల్లోనే విజయవంతంగా పూర్తి చేశామని మోదీ గర్వంగా ప్రకటించారు. "వందల సంఖ్యలో ఉగ్రవాదులను హతమర్చాం. వారి స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ అణు హెచ్చరికలు అబద్ధమని నిరూపించాం. మన సాంకేతిక ప్రతిభతో పాక్ గుండెలపై దాడి చేశాం. వారి ఎయిర్‌బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నట్టే ఉన్నాయి," అని ఆయన వివరించారు.

ప్రపంచం మద్దతు %–% ఎవరూ ఆపలేకపోయారు..
ప్రధాని మోదీ ప్రకారం, ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రపంచ దేశాల్లో ఎవరూ భారతదేశాన్ని నిలిపే ప్రయత్నం చేయలేదు. "అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ కూడా 'దాడి ఆపండి' అని చెప్పలేదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ప్రకటనలు చేసిన దేశాలు కేవలం మూడు మాత్రమే," అని వివరించారు.

"ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ భయంతో వణికిపోయింది. భారత సైన్యం సామర్థ్యం ప్రపంచానికి తెలిసింది. ఉగ్రవాదులతో పాక్ సంబంధాలు బహిరంగ రహస్యంగా మారాయి. ఎవరు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినా వారు మూల్యం చెల్లించక తప్పదు. మళ్లీ దాడులకు పాల్పడితే పాక్ భారీ మూల్యం చెల్లించాల్సిందే. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుంది %–% ముగిసిపోలేదు," అని ఘాటుగా హెచ్చరించారు.

కాంగ్రెస్ విమర్శలపై ఘాటు స్పందన
ప్రధాని మోదీ, "56 ఇంచుల ఛాతీ ఎక్కడంటూ కాంగ్రెస్ నాపై చేసిన విమర్శలు అసత్యప్రచారం మాత్రమే. వారు పత్రికల్లో హెడ్లైన్లకు సరిపోతారు గానీ ప్రజల గుండెల్లో నిలబడలేరు," అన్నారు. "ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నాయకుడూ చెప్పలేదు. మే 9న జేడీ వాన్స్ పెద్ద దాడి జరుగుతుందని హెచ్చరించగా, నేను వెంటనే స్పందించాను %–% బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం ఇస్తాం," అని స్పష్టం చేశారు.

"పాకిస్థాన్ ఎవరినైనా అనుసంధానించాలన్నా, కుయుక్తులు చేపట్టాలన్నా %–% భారత్ ఉరకలేస్తుంది. ఎవరూ ఊరుకోరు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి పాశవికత్వానికి ప్రతీక. దానికి సమాధానంగా సైన్యం తీసుకున్న చర్యలు భారత సాహసానికి నిదర్శనం" అని అన్నారు.

# కాలుష్య నివారణకు సీఎం కార్యాచరణ..

పాతాలుఢిల్లీ, ముంబయి, చెన్నై నగరాల్లో కాలుష్యం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు హైదరాబాద్‌లో తలెత్తకుండా ఉండాలన్నారు. రానున్న 25 ఏళ్ల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇతర మెట్రో నగరాల్లో ఎదురయ్యే సమస్యలను అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు రూపొందించాలన్నారు.

డ్రైనేజీ, కేబులింగ్ %–% సమగ్ర ప్రణాళికపై దృష్టి
అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కేబులింగ్ వ్యవస్థలను మెరుగుపర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు రూపొందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించడంతో పాటు, నిర్మాణ వ్యర్థాలను నిర్దిష్ట స్థలాలకు మాత్రమే తరలించాలని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

జలవనరుల పునరావాసానికి ప్రణాళిక
హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు పారుదల వ్యవస్థను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. జలమండలి తమ వనరులను సద్వినియోగం చేసుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న వారసత్వ కట్టడాలను సంరక్షించేందుకు కులీ కుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను బలోపేతం చేయాలని సీఎం సూచించారు.

పాతబస్తీ మెట్రో ప్రాజెక్టుకు వేగం
పాతబస్తీలో మెట్రో పనులకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదలైనందున పనులను వేగంగా పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. ఇతర దశల అనుమతుల విషయంలో జాప్యం అనర్థమని తెలిపారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయంతో తక్షణం పనులు ప్రారంభించాలని సూచించారు.

ఎలివేటెడ్ కారిడార్, మూసీ అభివృద్ధి ప్రణాళికలు
ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట్ ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయాలని సీఎం అన్నారు. హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. కోత్వాల్‌గూడ జంక్షన్ వద్ద ఇండియా గేట్, చార్మినార్ తరహాలో ప్రత్యేకత కలిగిన ల్యాండ్‌మార్క్‌ను నిర్మించాలన్నారు. మూసీపై బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలన్నారు.

జూ పార్క్, మిరాలం ట్యాంక్ అభివృద్ధికి పర్యాటక ప్రణాళికలు
నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించిన సీఎం, ఈ ప్రాంతాల్లో పర్యాటకులకు బస చేసేందుకు ఆధునిక వసతులతో టూరిజం ప్లాజా నిర్మించాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారితో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పాక్ దాడిలో అనాథలైన 22మంది చిన్నారులను దత్తత తీసుకోనున్న రాహుల్

న్యూఢిల్లీ, జూలై 29: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తన ఉదారతను చాటుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ కాల్పులతో అనాథలైన చిన్నారుల బాధ్యతను తీసుకునేందుకు ముందుకొచ్చారు. తల్లిదండ్రులు, కుటుంబాలను కోల్పోయిన పూంఛ్ జిల్లాకు చెందిన 22 మంది చిన్నారులను రాహుల్ దత్తత తీసుకోనున్నట్లు జమ్ముకశ్మీర్ కాంగ్రెస్ చీఫ్ తరీఖ్ అహ్మద్ వెల్లడించారు. ఆ చిన్నారుల గ్రాడ్యుయేషన్ పూర్తయ్యేవరకు వారి విద్య, వైద్యం, ఇతర ఖర్చులన్నీ రాహుల్ చూసుకోనున్నట్లు చెప్పారు. త్వరలోనే వీరికి తొలి విడత సాయం అందజేస్తామని తెలిపారు.

ఇజ్రాయెల్‌పై మోదీ మౌనం వంచనే: సోనియా

న్యూఢిల్లీ, జూలై 29: గాజాపై ఇజ్రాయెల్ దాడులు మానవత్వాన్ని మంటగలుపుతున్నా మోదీ ప్రభుత్వం మౌన ప్రేక్షకురాలిగా ఉండటం గర్హనీయమని సోనియాగాంధీ అన్నారు. ఇది రాజ్యాంగ విలువల పట్ల వంచనాత్మక విద్రోహమని ఆమె దుయ్యబట్టారు. మోదీ లజ్జాపూరిత మౌనం, తారస్థాయికి చేరిన నైతిక వంచన తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయని 'దైనిక్ జాగరణ్' అనే హిందీ పత్రికకు రాసిన వ్యాసంలో సోనియా పేర్కొన్నారు. అమాయక ఇజ్రాయెలీలపై హమాస్ జరిపిన అనాగరిక దాడులను సమర్థించాల్సి అవసరం లేదన్నారు. కానీ, ఆ దాడులకు ప్రతిస్పందనగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను కేవలం విపరీత చేష్టలుగా చూడలేమని, అది కచ్చితంగా హంతక నేరమేనని సోనియా స్పష్టం చేశారు. బలహీనుల పక్షం వహించి వారి హక్కుల కోసం గట్టిగా మాట్లాడిన ఉజ్వల చరిత్ర భారత్‌కు ఉన్నదని, ఆ వారసత్వాన్ని కొనసాగించాలని మోదీకి సోనియా సూచించారు.

# పాక్‌తో పోరాడే సంకల్పమే మీకు లేదు

అని రాహుల్ ప్రశ్నించారు. మంగళవారం లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. పెహల్గాం ఘటనలో మృతులకు ఆయన సంతాపం ప్రకటించారు. దాడికి ప్రతీకారంగా బలగాలు, ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై ఇండీ కూటమి ఒక్కతాటిపై నిలిచి మద్దతు పలికిందని గుర్తు చేశారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆపరేషన్ సిందూర్‌ను, 1971 నాటి యుద్ధంతో పోల్చడాన్ని రాహుల్ గాంధీ తప్పుబట్టారు. 1971లో జరిగిన యుద్ధంలో రాజకీయ సంకల్పం ఉందన్నారు. మనదేశంపై అమెరికా ఒత్తిడి చేసినా, తన నౌకాదళాన్ని హిందూ మహాసముద్రంలో మోహరించినా నాటి ప్రధాని ఇందిరా గాంధీ వెనక్కు తగ్గలేదన్నారు. అమెరికా.. విమాన వాహక నౌకతో వస్తున్నా ఇందిర డోంట్ కేర్ అన్నారని.. 'బంగ్లాదేశ్‌లో మేం ఏం చేయాలనుకున్నామో అది చేసితీరుతాం' అని అమెరికాకు ఆమె స్పష్టం చేశారని చెప్పారు. ఆమె ఆలోచనలో గందరగోళం లేదని.. దీన్నే 'రాజకీయ సంకల్ప బలం' అంటారని రాహుల్ నొక్కి చెప్పారు. పాక్‌తో యుద్ధం చేసేందుకు రాజకీయ సంకల్ప బలం లేదన్న విషయాన్ని ఒకరకంగా రక్షణమంత్రి రాజ్‌నాథే పాక్‌కు చెప్పారని రాహుల్ ఆరోపించారు. అర్ధరాత్రి 1:35 గంటలకు పాక్‌కు ఫోన్ చేసి.. సైనికేతర లక్ష్యాలపైనే దాడి చేశామని.. ఉద్రిక్తతలను పెంచడం తమ లక్ష్యం కాదని చెప్పినట్లుగా స్వయంగా రాజ్‌నాథే వెల్లడించడం దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మిలటరీ లక్ష్యాలను టార్గెట్ చేసుకోరంటే.. దానర్థం, పోరాటానికి రాజకీయ సంకల్పం లేనట్లేనన్నారు. ఇది.. 'మేం మీకు లెంపకాయ వేశాం. మరిన్ని లెంపకాయలు వేయబోం' అన్నట్లుగానే ఉందన్నారు. పాక్ మిలటరీ ఇన్‌ఫ్రాస్టక్చర్, వాయుసేన స్థావరాలపై దాడి చేయకూడదనే నిర్దేశించడంతోనే భారత్ కొన్ని ఎయిర్‌క్రాఫ్టలను కోల్పోవాల్సి వచ్చిందని ఇండోనేషియాలోని భారత రక్షణ అధికారి కెప్టెన్ శివ కుమార్ చెప్పారని రాహుల్ పేర్కొంటూ.. ఇది బలగాల చేతులు కట్టేయడం కాకపోతే మరేమిటి? అని ప్రశ్నించారు. కాగా పెహల్గాం ఘటనలో భద్రతా వైఫల్యానికి హెూం మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని రాజ్యసభలో విపక్షనేత మల్లికార్జున్ ఖర్గే అన్నారు.

అమిత్ షా.. సమాధానం చెప్పండి: ప్రియాంక

శత్రుదేశమైన పాకిస్థాన్‌కు దారులన్నీ మూసుకుపోయి.. దిక్కుతోచని పరిస్థితిలో పడ్డప్పుడు మనదేశం అకస్మాత్తుగా యుద్ధాన్ని ఎందుకు ఆపాల్సి వచ్చింది? అని మోదీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంకా గాంధీ ప్రశ్నించారు. అర్ధంతరంగా యుద్ధాన్ని ఆపడం దేశచరిత్రలోనే మొదటిసారి అని.. పైగా పాక్‌తో మనదేశం యుద్ధాన్ని ఆపుతున్నట్లుగా అమెరికా అధ్యక్షుడు ప్రకటన చేశారని ఆమె గుర్తుచేస్తూ.. ఇది ప్రధాని మోదీ బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. నాయకత్వం అంటే క్రెడిట్ తీసుకోవడం మాత్రమే కాదని, బాధ్యత తీసుకోవడం కూడా అని మోదీని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన కేంద్ర ప్రభుత్వం, ఇంటెలిజెన్స్ అదిపెద్ద వైఫల్యం అని దునుమాడారు. ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారు? హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేశారా? బాధ్యత తీసుకుంటున్నట్లుగానైనా ప్రకటించారా? అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్‌తో కాళ్లబేరానికి రావడం మినహా పాక్‌కు మరో అవకాశం లేకపోయిందని షా చెబుతున్నారని.. అయితే శత్రుదేశానికి ఆ అవకాశం ఎందుకిచ్చారు? అని ఆమె నిలదీశారు.

## ఏం చేసినా.. కవితను
# బీసీలు నమ్మరు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే.. అప్పుడు మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాగా, బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై కవితకు చిత్తశుద్ధి ఉంటే.. 72 గంటల దీక్షను గల్లీలో కాదు.. ఢిల్లీలో చేపట్టాలని ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య హితవు పలికారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై పోరాటం చేస్తామని తాము ప్రకటించగానే.. కవిత డ్రామాలకు సిద్ధమైందని మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కవితకు బీసీలు కనిపించలేదా? అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్లు పెంచే విషయంలో గత పాలకులు కనీస ప్రయత్నం కూడా చేయలేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్‌గౌడ్ విమర్శించారు.

స్పష్టం చేశారు. కాంగ్రెసతోనే సామాజిక న్యాయం సాధ్యమనడానికి టీపీసీసీ అధ్యక్షుడిగా తాను, ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క ఉండడమే ఉదాహరణ అని అన్నారు.

# కేంద్రం బీసీ బిల్లును క్లియర్ చేయాలి

చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పించాలని బీసీ బిల్లును శాసన సభలో పెట్టి గవర్నర్‌కు, కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతికి పంపడం జరిగిందన్నారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఆ బిల్లును వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఇందుకోసం సీఎం రేవంత్ నాయకత్వంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజాప్రతినిధులు అందరం కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. కొత్తగా రాష్ట్ర వ్యాప్తంగా 95 లక్షల రేషన్ కార్డులు, 4.50 లక్షల ఇళ్లకు రూ.22,500 కోట్లు కేటాయించామన్నారు.

ఈ ఏడాది మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలుగా రూ. 21 వేల కోట్లు కేటాయించామని ఆయన వివరించారు. బహిరంగ సభలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూడలేని కబోదులని విమర్శించారు. పథకాల అమలును చూసి కూడా విమర్శించడం దారుణమన్నారు. అంతకు ముందు డిప్యూ టీ సీఎం జుంటుపల్లి సీతారామస్వామి దేవాలయాన్ని సందర్శించారు. తర్వాత రూ.200 కోట్ల వ్యయంతో దౌలాపూర్ వద్ద ఏర్పాటు చేసే 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్', రూ.7.37 కోట్లతో తాండూరు పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనులకు, 20కోట్ల వ్య యంతో చేపట్టే 6 విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేశారు. కాగా విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి ఫొటో, పేరు లేకపోవడంపై ఆయన అనుచర వర్గం మండిపడ్డారు. దీంతో పోలీసులు వారికి నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు. అనంతరం భట్టి యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలో ఉన్న తన చిన్ననాటి స్నేహితుడు డాక్టర్ రవీందర్‌రావు ఇంటికి వెళ్లారు. ఆయన కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చిన్ననాటి చిత్రాన్ని ప్రత్యేకంగా గీయించి ఆయనకు స్నేహితులు అందజేశారు.

# కాంగ్రెస్‌లో పదవుల పండగ!

హైదరాబాద్, జూలై 29: కాంగ్రెస్‌లో పదవుల పండగకు రంగం సిద్ధమైంది. వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు చొప్పున పేర్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ప్రతిపాదనలపైన బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయి చర్చించనున్నారు. ఇందులోనే పదవుల భర్తీకి సంబంధించి మరింత స్పష్టత రానుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించి ఎంత త్వరగా ప్రతిపాదనలు పంపిస్తే.. అంత త్వరగా ఆమోదించి పంపుతానంటూ ఇటీవల టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీల్లో సీఎం రేవంత్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. జాబితా రూపకల్పనలో ఇన్‌చార్జి మంత్రులు అలసత్వం వహిస్తున్నారంటూ ఓ సందర్భంలో అసహనం వ్యక్తం చేశారు. తాజాగా సీఎం వద్దకు జాబితా చేరనున్న నేపథ్యంలో ఆమోదం లాంఛనమేనని, వారంలోపే పోస్టుల భర్తీ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

అలాగే, గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను కూడా వారం లోపే ప్రకటించనున్నట్లు పేర్కొంటున్నాయి. పార్టీ కమిటీల కూర్పుతోపాటు నామినేటెడ్ పదవుల భర్తీకి పేర్లు ప్రతిపాదించేందుకు టీపీసీసీ నియమించిన పరిశీలకులతో మంగళవారం మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయ్యారు. ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం ఏడు గంటల దాకా ఉమ్మడి జిల్లాల వారీగా జరిగిన సమావేశాల్లో ప్రతిపాదించిన పేర్లు, ఇతర అంశాలకు సంబంధించి మీనాక్షి, మహేశ్‌గౌడ్ లేవనెత్తిన సందేహాలను పరిశీలకులు నివృత్తి చేశారు. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇద్దరి పేర్లను ప్రతిపాదించగా, పార్టీ కమిటీల కూర్పు, పదవుల్లో యువతకు ప్రాధాన్యం ఇచ్చామని, సామాజిక న్యాయానికీ పెద్ద పీట వేశామని వివరించారు. కాగా, నామినేటెడ్ పోస్టుల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి.. నిర్ణయం తీసుకుంటామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తెలిపారు. పరిశీలకులు, నేతలతో సమావేశాల తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు సుదీర్ఘంగా సేవలందించిన ముఖేశ్‌గౌడ్, శివశంకర్‌ల విగ్రహాలను హైదరాబాద్‌లో పెట్టాలని కార్యకర్తలు అడుగుతున్నారని, ఈ విషయమై సీఎంతో మాట్లాడతానని తెలిపారు.

## వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ి ఖమ్మం జూలై 29
వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి మంగళవారం వైద్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత నెల రోజులలో క్షేత్ర స్థాయి తనిఖీల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న సిబ్బంది సేవల వినియోగం మరింత ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గమనించామని అన్నారు. ఆగస్టు 1 నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ లో నమోదు కావాలని, 3 రోజులలో సిబ్బంది రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్యూటీ సమయంలో గైర్హాజరు కావడం ఎట్టి పరిస్థితుల్లో సహించమని అన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో హాజరు కావాలని అన్నారు. వైద్య శాఖలో డిప్యూటేషన్ ఆసుపత్రి అవసరాల కోసం మాత్రమే ఉండాలని, వైద్యులు, సిబ్బంది సౌలభ్యం కోసం డిప్యూటేషన్ చేయడానికి వీలు లేదని, ప్రస్తుతం ఉన్న డిప్యూటేషన్ కేసులను కూడా రివ్యూ చేయాలని కలెక్టర్ డి.ఎం.హెచ్.ఓకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వైద్య అధికారులుగా ఆసుపత్రి పరిపాలన బాధ్యత కూడా పకడ్బందీగా పర్యవేక్షించా లని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.ఎం పని తీరు, ఫీవర్ సర్వే, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ వంటి పలు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించి రికార్డులను హెచ్.ఎం.ఐ.ఎస్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ అధికారులు వారి పరిధిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి కాకుండా చూడాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో అవసరమైన మేర వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. ప్రతి పీ.హెచ్.సి పరిధి లో లక్ష్యాలు నిర్దేశించుకొని నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించే అవసరం లేదని, మనం ఎన్ని డెంగ్యూ కేసులు గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తే అంత బాగా పని చేసినట్లుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. ఔట్ పేషెంట్ వచ్చే ప్రతి ఫీవర్ కేసు రోగికు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన కేసులలో చికిత్స అందించడంతో పాటు పరిసర ప్రాంతాల పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని అన్నారు. డెంగ్యూ కేసులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, రక్త కణాలు ఎలాఉంటున్నాయో పరిశీలించాలని అన్నారు. మన విధులలో చూపెట్టె చిన్న నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం సభ్యులను కోల్పోయే ప్రమాదం ఉంటుందని, అధికారులు సిబ్బంది అంతా అప్రమత్తతో విధులు నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో పి.హెచ్.సి. పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం వస్తుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. వద్ద అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు 20 శాతం బఫర్ స్టాక్ తో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పి.హెచ్.సి. లలో మరమ్మత్తు గురైన సి.బి.పి, ఇతర యంత్రాలను వారం రోజులలో బాగు చేయాలని కలెక్టర్ బయో మెడికల్ ఇంజనీర్ ను ఆదేశించారు.
ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యపెంచేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఒక పి.హెచ్.సి పరిధిలో అత్యధికంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగితే మరో చోట అధికంగా ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవాలు పెరుగుతున్నాయని, దీనికి గల కారణాలను కలెక్టర్ పి.హెచ్.సి. వారిగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఉంటే ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లరని , ఆ నమ్మకం కలిగేలా మన పని తీరు ఉండాలని అన్నారు.

# తేనెటీగల పెంపకం ఒక లాభదాయక వృత్తి మాత్రమే కాదు.. పర్యావరణ హితం కూడా












సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్

**100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు తేనెటీగల పెంపకం కిట్లను పంపిణీ**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తేనెటీగల పెంపకం ఒక లాభసాటి వృత్తి మాత్రమే కాక పర్యావరణకు మేలు చేసే ఒక మంచి కార్యక్రమమని, 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు ఈ వృత్తిలో ఉచిత శిక్షణ ఇచ్చి, కిట్లను కూడా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.

కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో మంగళవారం (29 వ తేదీ) జరిగిన తేనెటీగల పెంపకం కిట్ల పంపిణీ సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో అనేక నిర్మాణాలను సమీప గ్రామాల్లో చేపడుతుందని, అలాగే స్థానికుల ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో ఉచితంగా అందిస్తోందన్నారు. తేనెటీగల వంటి కీటకాలు మొక్కలపై తిరుగుతూ పరాగ సంపర్కానికి ప్రోది చేస్తాయని, తద్వారా వివిధ రకాల పంటలు బాగా పండుతాయన్నారు. కనుక ఇది పర్యావరణకు, పంటలకు మేలు చేసే వృత్తి అని పేర్కొన్నారు. పంటలకు సమీపంలో వీటి పెంపకం చేపడితే మరింత లాభదాయకంగా ఉంటుందన్నారు..

ఖర్చుకు వెనకాడకుండా 100 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ అందించాలని, కంపెనీ అందించిన తేనె తొట్టెల కిట్లతో పెద్ద ఎత్తున తేనె ఉత్పత్తి చేయాలని, మార్కెట్లో తేనెకు ఉన్న గిరాకితో లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ పా శ్రీ గౌతమ్ పోట్రు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సమీప ప్రాంత అభివృద్ధికి, ప్రజల జీవనోపాధికి తీసుకుంటున్న చర్యలు అద్భుతమని, కంపెనీ అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ బి పాటిల్ మాట్లాడుతూ తేనెటీగలపై మహిళలకు ప్రత్యేక ఉపాధి అవకాశ శిక్షణ ఇచ్చిన సింగరేణికి అభినందనలు తెలిపారు. తేనెటీగలకు అనువైన తగు పంటలను కూడా చేపట్టాలని, మునగ, వేప, కూరగాయల వంటివి కూడా సాగు చేయడం మరింత మేలు కలిగిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సులను, రక్షణ శిరస్త్రాణాలను, చేతి తొడుగులను ఇంకా ఇతర పరికరాలను అతిథులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఇంకా డైరెక్టర్ ఈ అండ్ ఎం శ్రీ. డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ శ్రీ కె.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ షాలెం రాజు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి పాల్గొన్నారు.

## చేతి వృత్తులకు భవిష్యత్తులో విలువ పెరుగుతుంది - జిల్లా కలెక్టర్







ప్రొడక్షన్ ప్రొడక్షన్ అసిస్టెంట్ మొదటి బ్యాచ్ ఎంపిక పూర్తయింది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 29 జూలై /అక్షరం న్యూస్ :**

యువత చేతివృత్తుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం పాల్వంచలోని ఐడీఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" కోర్సుపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "కంప్యూటర్ ప్రోగ్రామ్ చేయగలరు కానీ ఫర్నిచర్ తయారు చేయలేరు. ఈ వృత్తుల్లో స్థిరత, ఆదాయం రెండూ ఉంటాయి" అని పేర్కొన్నారు. ఈ శిక్షణ పూర్తి అయిన అనంతరం నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు పారితోషికంతో ఉద్యోగ అవకాశాలు ఉండగా, కొందరికి రూ.1 లక్ష వరకు వేతనాలు అందే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని యువత వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో%-% ఎన్ ఎస్ టి ఐ , ఎఫ్ ఎఫ్ ఎస్ సి హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించాయి. ఫర్నిచర్ అండ్ ఫిటింగ్స్ స్కిల్ కౌన్సిల్ ( ఎఫ్ ఎఫ్ ఎస్ సి ) రీజనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ప్రశాంత్ పీ. ఆధ్వర్యంలో శిక్షణ అవకాశాల గురించి సమగ్రంగా వివరించారు. డ్రాయింగ్ %c% టెస్ట్ ద్వారా ఎంపిక %-% మొదటి బ్యాచ్ కు శుభారంభం ఈ కార్యక్రమంలో నిర్వహించిన డ్రాయింగ్ మరియు టెస్ట్ ద్వారా మొదటి బ్యాచ్ గా 10 మంది గిరిజన యువత ఎంపికయ్యారు. వారు ఎన్ ఎస్ టి ఐ హైదరాబాద్ లో మూడు నెలల పాటు శిక్షణ పొందనున్నారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు:

1. డి. రామ్ చరణ్ (బెండలపాడు)
2. కె. జంపన్న బాబు (బొజ్జిగుప్ప రామచంద్రుని పేట)
3. కె. వెంకటేష్ (బెండలపాడు)
4. కె. అఖిల్ (ఇల్లందులపాడు తండా)
5. డి. అర్జున్ రావు (వడ్డే రంగాపురం)
6. బి. రాజు (మణుగూరు)
7. బి. విష్ణువర్ధన్ (రామవరం)
8. కె. ప్రసాద్ (రామచంద్రుని పేట)
9. కె. రామకృష్ణ (బొజ్జిగుప్ప)
10. ఎస్. వీరేంద్ర గోపాలస్వామి (బెండలపాడు)

ప్రతి అభ్యర్థికి జిల్లా యంత్రాంగం ద్వారా రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.5,000 చొప్పున అందించనున్నారు.

సి ఎస్ ఆర్ ద్వారా వసతి %c% భోజనం %-% అభిమన్య ఇంటీరియో డొనేషన్ అభిమన్య ఇంటీరియో ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ వర్మ , ఎంపికైన అభ్యర్థుల కోసం హైదరాబాద్‌లో మూడు నెలల పాటు వసతి మరియు భోజన ఖర్చుల నిమిత్తం రూ.1,12,200 విలువైన చెక్కును కలెక్టర్ కు అందజేశారు. ఈ సాయం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ( సి ఎస్ ఆర్ ) పథకం ద్వారా చేయబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ దిలీప్ వర్మ ను ప్రత్యేకంగా అభినందించారు. ఎఫ్ ఎఫ్ ఎస్ సి రీజనల్ స్కిల్ చాప్టర్స్ సౌత్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ పీ. మాట్లాడుతూ, ఫర్నిచర్ రంగంలో పాన్ ఇండియా స్థాయిలో నెలకు రూ.1 లక్ష వరకు సంపాదించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈరోజు ఎన్నికైన అభ్యర్థులకు ఆగస్టు 4 తారీకు నుండి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో స్కిల్ అకాడమీ అసిస్టెంట్ మేనేజర్ అబ్బోజీ సంతోష్ చారి, మెప్మా పిడి రాజేష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా కార్పెంటర్ల సంఘం అధ్యక్షుడు రామడుగు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వండే నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోండి.

ఏఐసిటియూ జిల్లా కార్యదర్శి వెంకన్న, రామ మోహన్ చారి డిమాండ్



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 29/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి అదేవిధంగా కేసముద్రం విలేజ్ పాఠశాల లలో మధ్యాహ్న భోజనం వంటలు వండే కార్మికుల వద్దకు ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహనా చారి లు వెళ్లి సర్వే చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము వంట నిర్వాహకులకు ఉచిత వంట గ్యాస్ ఇవ్వాలని కట్టెలతో వంట లు వండడం మూలంగా వారి యొక్క కళ్ళు దెబ్బతింటున్నాయని వారు అన్నారు.అంతేకాకుండా ప్రతి నెల నెల వంట బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వము అట్టి బిల్లులను నెలనెల ఇవ్వకపోవడం మూలంగా అప్పుల పాలు అవుతున్నారని వడ్డీలు తెచ్చి వంటలు వండే పరిస్థితి వస్తున్నదని కాబట్టి ప్రభుత్వము నెల నెల బిల్లులు చెల్లించాలని వారు అన్నారు. వీరి యొక్క సమస్యల సాధన కోసం పోరాటాలు చేపడతామని వారు తెలియజేశారు.ఇందులో పాల్గొన్నవారు బొల్లి రాజమ్మ, ఎ లబోయిన సుభద్ర ,సు కుణమ్మ,కీర్తి సరిత,ఎండి అలీమా,వెన్ను సారమ్మ, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులుగా నరేష్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ అధ్యక్షులుగా గోదావరిఖని కి చెందిన పోలవేణి నరేష్ ని నియమించినట్టు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ తెలిపారు. వరంగల్ లో జరిగిన బీసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయిని భరత్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు బీసీల హక్కుల పోరాటాల కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు ఈ పదవి రావడానికి సహకరించిన బీసీ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## సింగరేణి సంస్థ సాధించినలాభాలను వెంటనే ప్రకటించాలి!

ఐ కృష్ణ ఇఫ్టు రాష్ట్ర అధ్యక్షులు.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**


ఆర్ జీవన్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఐ ఎఫ్ టి యూ కార్యాలయం లో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ఐ ఎఫ్ టి యూ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ హాజరై మాట్లాడుతూ,సింగరేణి సంస్థ 2024-2025 వార్షిక లాభాలు గడిచి దాదాపు 4 నెలలు గడుస్తుంది. లాభాలను ప్రకటించటంలో కంపెనీ అలసత్వం ఆలస్యంను తీవ్రంగా ఖండిస్తున్నాము. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి తీసుకొచ్చి లాభాలను వెంటనే ప్రకటించేటట్లు చేయాలి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మిక లాభాలను ప్రకటించి కార్మికుల వాటా 40 శాతం చెల్లించాలి.

సింగరేణి కంపెనీ లాభాలను ప్రకటించకపోవడంపై కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలు సింగరేణి యాజమాన్యం పై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి లాభాన్ని ప్రకటించే విధంగా కృషి చేయాలని సింగరేణిలో పనిచేస్తున్న అన్ని కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఇట్టి సమావేశంలో యూనియన్ రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈ.రామకృష్ణ యూనియన్ ఆర్ జి వన్ డివిజన్ సెక్రెటరీ సిహెచ్ .శేఖర్ ఇఫ్ టు నాయకులు ఐ. రాయయ్య,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవసారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాబీర్ పాషా కు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 29 జూలై /అక్షరం న్యూస్:**

రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి కార్యాలయంలో ఈరోజు ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని సుఖశాంతులతో శాంతి శ్రేయస్సుతో ఆయురారోగ్యాలతో ఉండాలని సాగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు సన్మాన కార్యక్రమంలో ఇక్బాల్ ఖురేషి,ఎండి అమీర్ ఖాద్రి, అబ్దుల్ రబ్, ఎండి ఖమర్, వెంకయ్య,ఆబిద్ హుస్సేన్, రంజాన్ అలీ, నలీం,ఎల్ఐసి సిరాజ్, జావిద్, బాబు జాని ఖాన్, ఉర్సూగర్ షరీఫ్, ప్రెస్ జమీల్, శ్రీనివాస్ రెడ్డి, ఎండి మౌలానా, రుక్నుద్దీన్, కాశీ విశ్వనాథం, 22 వార్డు ఎండి యాకూబ్,22 వార్డు ఇర్ఫాన్, శమ్సుద్దీన్,మోహిన్, ఎండి జమాల్, యాకోబ్ ఖాద్రి,హమీద్, జహీర్, ముస్లిం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు



# ఆర్.జి 1 ఏరియా ఆధ్వర్యం లో సుందిళ్ళ గామములో ఉచిత మెడికల్ క్యాంప్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆర్.జి 1 ఏరియా పరిది లోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా రామగుండం ఏరియా 1 జీఎం డి.లలిత్ కుమార్ గారి సూచన మేరకు ప్రతి నెల ప్రభావిత గ్రామాలైన సుందిళ్ళ, జనగామ, ముస్త్యాల గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంప్ లను నిర్వహించటం జరుగుతుంది. ఈ మేరకు మంగళవారం సుందిళ్ళ గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.సింగరేణిలోని అన్ని ఏరియాలలో ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత వైద్య శిభిరాలను లను నిర్వహించటం జరుగుతుంది. ప్రజల ఆరోగ్య విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామా ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. ఇందులో భాగంగా మెడికల్ క్యాంప్ లో సీజనల్ వ్యాధులు పరిక్షలు చేయటం జరిగింది. జ్వరం, జలుబు, బిపి, షుగర్, చర్మ వ్యాధులు, కంటి సమస్యలు తదితర పరిక్షలు చేసి తగిన మందులను ఇవ్వటం జరిగింది. వర్షాకాలం దృష్ట్యా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, సిజనల వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను వివరించారు. సుందిళ్ళ మెడికల్ క్యాంప్ కు సుమారు 200 మంది హాజరు కావటం జరిగిందని హెల్త్ ఆఫీసర్ డా. కారం పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్, ఎసిఎంఓ డాక్టర్ అంబిక, హెల్త్ ఆఫీసర్ డా. కారం పద్మ, డాక్టర్ ప్రశాంత్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎంత వేగంగా ఇల్లు పూర్తి చేస్తే, అంతే వేగంగా ప్రతివారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు జమ**

**అర్హులందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం,జూలై 29 (అక్షరం న్యూస్)**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు.ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఇవో దీక్షా రైనా, రఘునాథపాలెం తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ**

**వనమహోత్సవం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి.**

**మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి రఘునాథపాలెం మండలంలో అనువైన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం,జూలై 29 (అక్షరం న్యూస్)**

భావితరాలకు పచ్చదనం ఇచ్చే మొక్కలు పెంచే వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రఘునాథపాలెం మండలం జింకల తండా గుట్ట వద్ద వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు కోసం మెగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. గుర్తించిన స్థలంను ఎర్రమట్టితో చదునుచేసి మంత్రులతో విఐపి మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం క్రింద బ్లాక్ ప్లాంటేషన్ కొరకు జిల్లాలో గుర్తించిన స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, మంత్రులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

నర్సరీలో అందుబాటులో ఎన్ని ఎత్తైన మొక్కలు ఉన్నాయి, బయట నుంచి ఎన్ని తెప్పించుకోవాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని అన్నారు. నాటిన మొక్కలకు రెగ్యులర్ గా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, రఘునాథపాలెం తహశీల్దార్ శ్వేత, ఎంపీడిఓ, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఏటీసి కోర్సుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలి

**ఖమ్మం,జూలై 29 (అక్షరం న్యూస్)**

ఐటిఐ, ఏటిసి సెంటర్ లలో ఉన్న కోర్సుల గురించి జిల్లాలో విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మంగళవారం ఐటిఐ ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుద్ధ్య నిర్వహణ, పెట్రోలు పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో బిపిసిఎల్, ఐఓసిఎల్ ప్రతినిధులతో కలిసి గుర్తించిన స్థలాలను పరిశీలించి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అనుకూలంగా ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, రఘునాథపాలెం, మధిర, సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలం తహసీల్దార్ల సమన్వయంతో ఎంపిక చేయాలని అన్నారు. ప్లాంట్ నిర్మాణానికి గల అవకాశాలపై రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఐటిఐ, ఏటిసి కేంద్రాలలో మొత్తం 255 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలను కవర్ చేస్తూ ఐటిఐ, ఏటిసి కోర్సుల పట్ల యువతకు అవగాహన కల్పించాలని, వీటికి జెడ్పీ సీఈఓ, మున్సిపల్ కమీషనర్ పూర్తి సహకారం అందించాలని అన్నారు. ఐటిఐ, ఏటీసీ సెంటర్ లో అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల గురించి చిన్న, చిన్న వీడియోలు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని అన్నారు. ఇంటర్ డ్రాప్ ఔట్ విద్యార్థుల వివరాలను సేకరించి, వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సుల గురించి వివరించి వారికి ఆసక్తి కల్గిన కోర్సులో జాయిన్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల పరిధిలో చదవడం, రాయడం రాని వారిని గుర్తించాలని అదనపు కలెక్టర్ అదనపు డిఆర్.డిఓ. ను ఆదేశించారు. అక్షరాస్యత పెంచడం పై రిసోర్స్ పర్సన్ కు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన 10వ తరగతి పాస్ కాని ప్రజలకు అవగాహన కల్పించి ఆగస్టు 5 వరకు ఓపెన్ స్కూల్ లో జాయిన్ చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులను చేసామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎక్కడైనా టాయిలెట్ మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులకు మున్సిపాలిటీల ద్వారా అవసరమైన ప్రతిపాదనలు ఆగస్టు 10 లోపు అందించాలని అన్నారు. మున్సిపాలిటీలలో ఉన్న జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేని పక్షంలో 5 కంప్యూటర్ లతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల వివరాలు, అందుబాటు లో ఉన్న సీట్లపై మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్డీఓ నరసింహా రావు, అడిషనల్ డిఆర్డీవో జయశ్రీ, ఖమ్మం మున్సిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థలో వందరోజుల ప్రణాళిక కార్యక్రమాలు ముమ్మరం








**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో బాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మంగళ వారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. శిధిలా వస్థ లో ఉన్న భవనాలు వెంటనే ఖాళీ చేయాలని , పరిసరాలలో ఎవరూ సంచరించరాదని హెచ్చరిక నోటీసులు అంటించారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల్లో నల్లా నీటికి క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి గాంధీ నగర్ లోని కమ్యూనిటి టాయిలెట్స్ లో వసతులు పరిశీలించారు . ఆవరణ అంతా పరిశుభ్రం చేయించారు. చైతన్య పురి కాలనీలో ముళ్ళ పొదలు తొలగించారు. పరిసరాల పరిశు భ్రతపై , తడి చెత్త , పొడి చెత్త వేరు చేయడం , దోమల నిర్మూలన , కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు . తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే కళాజాతాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , నాగ భూషణం , మెప్మా సి ఓ ప్రియదర్శిని , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , వార్డ్ అధికారులు , సానిటరీ జవాన్లు , మెప్మా ఆర్ పి లు ,స్వశక్తి మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి టౌన్ షిప్ లో శ్రీఅయ్యప్ప స్వామికి అభిషేకం

**-అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై29 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శ్రీఅయ్యప్పస్వామి వారి జన్మ నక్షత్రం అయిన లిఉత్తరా నక్షత్రంలి ని పురస్కరించుకొని మంగళవారం వారం ఉదయం ఎన్ టి పి సి, పి టి ఎస్ ( వైకుంఠపురం ) హరి హర దేవాలయ ప్రాంగణంలోని అయ్యప్ప స్వామి వారికి విశేష పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు భ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ శ్రీఅయ్యప్ప స్వామి వారి కి సుగంధ ద్రవ్యాలు పంచామృతాలతో అభిషేకం మరియు ప్రత్యేక పూజలు చేసారు అని అన్నారు. ఈ సందర్భంగా వామన శర్మ గారు మాట్లాడుతు ప్రతి ఒక్కరు అయ్యప్ప స్వామి నామం స్మరించి స్వామి వారి అనుగ్రహం పొందాలని, సాయంత్రం ఘనంగ పడి పూజ జరుగుతుంది అని తెలిపారు . ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, ఆలయ కమిటి సభ్యులు సంపత్ రావు, గురు స్వాములు బూమల్ల చందర్ స్వామి, శ్రీధర్ స్వామి, సాంబయ్య స్వామి, క్రాంతి స్వామి తదితరులు పాల్గొన్నారు

# తెల్లం వెంకట్రావు ను సస్పెండ్ చేయాలి..

### సేవాలాల్ సేన బూర్గంపాడు మండల అధ్యక్షుడు గుగులోతు రాంబాబు నాయక్..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /బూర్గంపాడు .అక్షరం న్యూస్/ జూలై 29:**
బూర్గంపాడు మండల సేవలాల్ సేన అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్, మరియు బూర్గంపాడు మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అందరికీ సమానంగా చూడాల్సిన బాధ్యత కలిగిన వ్యక్తి ,కులాల మద్యన తగువు పెట్టడం ,చట్ట విరుద్ధం..అతనిని తక్షణమే శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . ఈ తెలంగాణ ప్రాంతంలో అన్నాదమ్ములుగా కలిసిమెలిసి జీవిస్తున్న లంబాడ ,కోయ సోదరుల మధ్య వర్గ విభేదాలు సృష్టిస్తున్నారు .ఎస్టి జాబితాలో నుండి లంబాడీల ను తీసేయాలని సుప్రీంకోర్టులో కేసు పెట్టిన విషయమై సేవాలాల్ సేన బూర్గంపాడు మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం. అసెంబ్లీ ఎన్నికలలో లంబాడి ఓట్లతో గెలిచి గద్దె నేక్కి ,రాజభోగం అనుభవిస్తూ రెండు కులాల మధ్య చిచ్చుపెట్టి,రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి తీవ్ర మచ్చ తెస్తున్నారు , ఏజెన్సీ ప్రాంతలను అభివృద్ధి చేయకుండా గిరిజనులను పక్కదోవ పటిస్తున్నారు.ఇలాగే వ్యవహరిస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బంగపాటు తప్పదు అని హెచ్చరిస్తున్నాం. వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి తెల్లం వెంకట్రావు ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక ఉపాధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ గారు, బూర్గంపాడు మండల యూత్ ప్రెసిడెంట్ తేజావత్ ప్రేమ్ కుమార్, సారపాక టౌన్ అధ్యక్షులు ఆంగోతు రఘు, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ భూక్యా వినోద్ కుమార్, సారపాక టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోత్ శంకర్, సారపాక టౌన్ ప్రధాన కార్యదర్శి బాదావత్ నాగరాజు, భూక్య రంగ, లకావత్ హరిలాల్, గుగులోత్ గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో ప్రాణపాయ స్థితి నుండి బయటపడ్డ యువరైతు సన్మానించిన గ్రామస్థులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 29 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లి అనే యువరైతు గత వారంలో పొలం పనులు చేస్తుండగా పాముకాటు వేసింది. కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందాడు. ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డాడు. గ్రామములోని బొడ్రాయి వద్ద దాసరి మల్లి ని మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## మార్కెట్ కూలి కార్మికులకు యూనిఫాం పంపిణీ చేసిన గంట సంజీవరెడ్డి



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 29/అక్షరం న్యూస్ :-**తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో పనిచేసే 154 మంది కూలి,228 హమాలి కార్మికులకు ఒక్కో కార్మికుడికి 2000 రూపాయల విలువైన యూనిఫామ్ ను మార్కెట్ యార్డ్ నుండి యూనిఫామ్ దుస్తులు చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా అందివటం కొరకే సిద్ధంగా ఉన్న యూనిఫాంలో నుండి మంగళవారం పదిమందికి లాంఛనంగా అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా కూలి కార్మికులకు క్రమం తప్పకుండా మార్కెట్ యార్డ్ నుంచి వచ్చే దుస్తులు పాలకమండలి వారు అదేవిధంగా మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు కార్మికులకు రావలసిన బట్టల్ని సకాలంలో అందించే ప్రయత్నం చేస్తున్నందుకు డి యం ఓ వెంకటేశ్వర్లు,ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమర లింగేశ్వరరావు,మార్కెట్ డైరెక్టర్ ఓలం రమేష్,ఆర్టిఏ సభ్యులు రావుల మురళి,గ్రేడ్ 3 సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మార్కెట్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు మిట్ట గడుపుల వెంకన్న,బండి రాజు,ప్రవీణ్, తార,సాంబలక్ష్మి,జాటోత్ మంజుల,రజిత,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ త్రీడీ కళకు యూకే పేటెంట్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 28 అక్షరం న్యూస్:**
అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్, మెకానికల్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ ఆధునిక పద్ధతులను ఉపయోగించి సృష్టించిన 10 త్రీడి డిసైన్స్ కి అరుదైన గౌరవం దక్కింది. యుకె కి చెందిన అధికారక ఇంటలెక్చువల్ ప్రాపర్టీ పేటెంట్ ఆఫీస్ వారు ఈ 10 త్రీడీ డిజైన్స్ పేటెంట్ హక్కులను కృష్ణ పేరు మీద నమోదు చేశారు. దాదాపు 14 ఏళ్ల నుంచి తాను త్రీడీ కళపైన చేస్తున్న కృషికి గుర్తింపుగా తాను వేసిన త్రీడి డిజైన్స్ కి యూకే పేటెంట్ హక్కులు రావడం గర్వంగా ఉందని కృష్ణ తెలిపారు. భారత దేశంలో పుట్టిన ఎన్నో సాంకేతిక విజ్ఞాన శాస్త్రాలలో త్రీడీ కళ కూడా ఒకటని కృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ విజయానికి ముందు నుంచి సలహాలు ఇస్తూ ప్రోత్సహించిన మెకానికల్ ప్రొఫెసర్ శ్రీధర్ రెడ్డి గారికి, కళాశాల ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్ గారికి, వైస్ ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్‌కి, తోటి ఉద్యోగులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

## వైభవంగా ముగిసిన జిల్లా మహాసభలు సభల్లో పలు తీర్మాణాలు ఆమోదం

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి స్థానిక ఎన్నికల్లో ఐఖ్యంగా ముందుకు సాగుదాం

## బలమైన కేంద్రాల్లో సత్తాచాటుదాం.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /29 జూలై/ అక్షరం న్యూస్ :**
ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన ఎజెండా అని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎందాకైనా, ఎవ్వరితోనైనా పోరాటం చేసేందుకు సిద్ధం అని ఆ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం శేషగిరి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఈనెల 26,27 తేదీల్లో సిపిఐ జిల్లా 3వ మహాసభలు అత్యంత ఘనంగా జరిగాయని, ఆ మహాసభల్లో 30 మందితో జిల్లా కార్యవర్గాన్ని, 79 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. మహాసభల కంటే ముందే 22 రెవెన్యూ మండలాలు, 3 మున్సిపాలిటీలు, 1 నగరపాలక సంస్థ పరిధిలో 713 గ్రామశాఖల మహాసభలు జరిపామని, జిల్లా వ్యాప్తంగా సిపిఐలో 13474 మంది శాశ్వత ప్రాథమిక సభ్యత్వం కలిగిన వారు ఉన్నట్లు జాతీయ నాయకత్వ సూచనల మేరకు కమిటీలో 10 శాతం యువతకు, మరో 10 శాతం మహిలకు ప్రధాన్యత కల్పించామని, మహాసభ వేధికగా 49 తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఇందులో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీ జలాలు జిల్లాలోని ప్రతీ ఎకరాకు అందించాలని, కొత్తగూడెం, ఇల్లెందుల్లో ఓపెన్ కాస్టు బొగ్గు గనులను తక్షణమే ప్రారంభించాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో కళాక్షేత్రాలు నిర్మించాలని, నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించు కోవాలని, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ బకాయిలు విడుదల చేయాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని, పేదల సాగులో ఉన్న మిగులు పోడు భూములకు పట్టాలివ్వాలని, జాతీయ ఉపాధిహామీ పథకంలో 200 పనిదినాలు, రోజుకు రూ.600 చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, జర్నలిస్టులు, అడ్వకేట్లకు నామినల్ ధరకే ఇండ్ల స్థలాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, స్వామినాధన్ కమీషన్ మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలకు విద్యా, వైద్య రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, మహిళ రక్షణ చట్టాలు, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తెలంగాణ ఉద్యమ కారులకు 200 గజాల ఇల్లు, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరీ చేయాలని, అశ్వారావుపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్, ఆర్టిసి డిపో, హార్టీకల్చర్ యూనివర్సిటి, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని, పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారం, కేటిపిఎస్లో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసి వరద ముంపు నుండి గ్రామీణ ప్రాంతాలకు రక్షణ కల్పించాలనే తిర్మాణాలతో పాటు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నూతన నాయకత్వం ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలుపుకోవాలని, హామీల అమలు కాకుంటే ప్రశ్నించేందుకు, వాటి సాధనకు వెనుకడుగు వేసేది లేదన్నారు. జిల్లాలో సిపిఐ బలమైన నిర్మాణాన్ని కలిగిఉందని, సభ్యత్వం కలిగి వారే కాకుండా ర్యాలీలు, సభల్లో 40 నుండి 50వేల మంది పాల్గొంటున్నారని చెప్పారు.

సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా ఎర్రజెండా రెపరెపలాడాలని, క్రిందిస్థాయి నుండి పార్టీ సంస్థగత నిర్మాణం మరింత బలంగా మారాలని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఐఖ్యంగా పనిచేద్దామని, బలమైన స్థానాల్లో గతంలో మాదిరిగానే మన సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్టి సలీం, మున్నా లక్ష్మీ కుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, అడుసుమిల్లి సాయిబాబు, మువ్వా వెంకటేశ్వరరావు, కందుల భాస్కర్, బి వీరస్వామి, ఉప్పుశెట్టి రాహూల్, ఎస్ కే ఫహీమ్, అడ్డగర్ల తాతాజీతోపాటు కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలందరికీ ఇంటి పట్టాలు ఇచ్చి, మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలి.

### సిపిఎం డిమాండ్.

### సిపిఎం సర్వేలో సమస్యల వెల్లడి. సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా ఆందోళనలు చేపడతాం.లిక్కి బాలరాజు. సిపిఎం పట్టణ కార్యదర్శి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 29 జులై/ అక్షరం న్యూస్ :**
రామవరం ప్రశాంతినగర్ లో గత తొమ్మిది సంవత్సరాలుగా గిరిజన ఆదివాసి 100 కుటుంబాలు ఎటువంటి ఆధారాలు లేక సరిగా ఇండ్లు నిర్మించుకో లేని స్థితి ఉందన్నారు. కరెంటు సౌకర్యం , మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ఆదివాసీలందరికీ ప్రభుత్వం వెంటనే ఇంటి పట్టాలు పంపిణీ చేసి, మౌలిక సౌకర్యాలు ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు పేర్కొన్నారు. స్థానిక సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి లో సమస్యల పై సమగ్రమైన సర్వే నిర్వహించడం జరిగింది. ఆదివాసీలు నివసించే ప్రాంతానికి వెళ్లి వారితో ముచ్చటించారు. సిపిఎం ప్రతినిధి బృందంతో స్థానిక గిరిజనులు వారి సమస్యలు విన్నవించుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం తొమ్మిది సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ రాజకీయ నాయకుల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయని, తప్ప మా బతుకులు మారడం లేదని ఆవేదనతో సిపిఎం ప్రతినిధి బృందానికి విన్నవించుకున్నారు. ఈ ప్రతినిధుల బృందంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ పట్టణ కమిటీ సభ్యులు పప్పుల ప్రమోద్ నాగకృష్ణ, కోడి మురళి ,ఎస్ఎఫ్ఐ నాయకులు వినీల్ ఉన్నారు. వారి సమస్యలు విన్నటువంటి సిపిఎం నాయకత్వం గిరిజన సమస్యలు న్యాయమైనవని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు మంత్రులు చొరవ తీసుకొని ప్రభుత్వం నుంచి రావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పనలో కృషి చేయాలని వారు అన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు మానుకోట పర్యటను విజయవంతం చేయండి.



**మహబూబాబాద్/కేసముద్రం /జూలై 29/అక్షరం న్యూస్ :-**
బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా ఎన్ రామచంద్రరావు ఎన్నికైన తరువాత మొదటిసారి మానుకోట జిల్లా కు విచ్చేయుచున్న సందర్భముగా కేసముద్రం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అద్యక్షతన సన్నాహక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా కేసముద్రం మండల ప్రభారి మాజీ జెడ్పి టిసి నాయిని ధర్మారెడ్డి మాట్లాడుతూ రేపు మానుకోట విఆర్ ఎన్ గార్డెన్ లో నిర్విహించే మానుకోట జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమవేశానికి కేసముద్రం మండలం నుండి బిజెపి కార్యకర్తలు,అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలిపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి,బోనగిరి ఉపేందర్ ,మండల నాయకులు గాంతి వెంకటరెడ్డి,సింగంశెట్టి మధుకర్,బోడ వెంకన్నలు పాల్గొన్నారు.

## సింగరేణి యువబలగం ఆధ్వర్యంలో సిఎండి బలరాం పుట్టినరోజు సందర్భంగా విత్తనపు బంతులు విసిరివేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 29 అక్షరం న్యూస్:**
సింగరేణి యువ బలగం టీం ఆధ్వర్యంలో సింగరేణి సిఎండి బలరాం పుట్టినరోజు సందర్భంగా మంగళవారం అర్జీ-3 ఏరియాలోని ఓసిపి టు డంప్ యార్డు గుట్టపైకి 500 అడవి చెట్ల జాతి విత్తనాలు,పండ్లు మరియు కూరగాయల విత్తనపు బంతులు విసిరివేయడం జరిగింది.అనంతరం సింగరేణి యువ బలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ ప్రకృతి ప్రేమికుడు,కార్మికుల సంక్షేమం,రక్షణ కోసం పనిచేసే నిస్వార్థ శ్రేయోభిలాషి, ఎంత ఎదిగిన ఒదిగి ఉండే మనస్తత్వం ఉన్న సింగరేణి సిఎండి బలరాం పుట్టిన రోజు సందర్భంగా వారు చేస్తున్న హరిత కార్యక్రమాలను స్పూర్తిగా తీసుకొని వారి పుట్టినరోజున విత్తన బంతుల కార్యక్రమం ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారు ఒకరే ఇప్పటికీ 20,000 చెట్లు నాటడం జరిగింది.మనవంతుగా కూడా చెత్తను నాటాలి లేదా చెట్లు నాటే కార్యక్రమంలో చేరాలి మరియు ఇతరులను కూడా అదే చేయమని ప్రోత్సహించినప్పుడే ప్రకృతి బాగుంటుంది. ప్రకృతి బాగుంటేనే మానవ మునుగడ కొనసాగుతుంది. ప్రకృతితో స్నేహం అనేది అనుభూతినిస్తుందనీ బలరాం సార్ చేస్తూనే తెలుస్తుంది అని తెలిపారు.మనం కూడా వారిని ఆదర్శంగా తీసుకొని ప్రకృతి పరిరక్షణ బాటలో నడవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం ప్రతినిధులు బుడిగే క్రాంతి,పాశం శ్రీనివాస్ రెడ్డి,సంధి శ్రీనివాస్ రెడ్డి, బోయిన్ పల్లి శ్రీకాంత్ రావు,మండ సురేష్,గౌడ సత్తన్న,కోమకుల శ్రీనివాస్, తిరుమల్, పురుషోత్తం, రాంబాబు, రాజు, రమేష్, శివ, సదా లింగం, అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

# బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-29 అక్షరం న్యూస్**

బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణ కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాత శిశు ఆసుపత్రి, గోపాల్ పూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గద్దెలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో వార్డులను క్షుణ్ణంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగుల కొరకు నూతనంగా నిర్మించిన షెడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని, ప్రతిరోజు తప్పనిసరిగా హాజరు వివరాలను బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను గర్భిణీ మహిళలకు అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ోపాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అన్నారు. గద్దెలపల్లి ప్రాథమిక ఆసుపత్రిని పరిశీలించి ఏ.ఎం.సి ప్రొఫైల్ సక్రమంగా నిర్వహించాలని, ఎన్ .సి .డి స్క్రీనింగ్, ఎక్స్ రే .టి.బి. ముక్త్ భారత్ మరియు ఆరోగ్య మహిళ తదితర వాటిపై ఆరా తీశారు. ఓ.పీ సేవలు పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎం.పీ.డీ.వో. శశికళ, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఏ.ఈ.పి.ఆర్. అనుదీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు అందుబాటులో జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి , ప్రతినిధి జూలై -29 అక్షరం న్యూస్**



సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు. మిగిలిన రోజులలో అత్యవసర పరిస్థితుల్లో పనుల కోసం అదనపు కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహిస్తున్నందున ఈ స్వల్ప మార్పు తీసుకుని వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు లివిజిటింగ్ సమయంలోలి సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని లిజిల్లా కలెక్టర్లి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

### ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఆసుపత్రి విధులకు సకాలంలో హాజరు కావాలి

### మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నలుగురు సిబ్బందికి మెమోలు జారీ



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై -29 అక్షరం న్యూస్**

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. దిమంగళవారం మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో ఉదయం 11.30 గంటల వరకు ఆర్.ఎం.ఓ డాక్టర్ టి.వి. రాజశేఖర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజశేఖర్, ఎం.ఎన్.ఓ శంశీర్ ఖాన్, ఎన్.సి.డి కాంట్రాక్ట్ ఉద్యోగి సాహితీ ప్రియ లు విధులకు హాజరు కాకపోవడాన్ని జిల్లా కలెక్టర్ గమనించారు.

ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం లేదా సమయపాలన పాటించకుండా ఆసుపత్రికి లేటుగా రావడం, బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేయకపోవడం పై 3 రోజులలో వివరణ ఇవ్వాలని తెలుపుతూ కలెక్టర్ మెమో జారీ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి విధులను వైద్య సిబ్బంది, వైద్యులు ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ బీజేపీలోనే కాదు ఏ పార్టీలో విలీనం కాదు

### బిఆర్ఎస్ పార్టీది తెలంగాణ భావజాలం

### బీజేపీది ఆర్ఎస్ఎస్ భావజాలం -బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి టౌన్ జూలై 29 అక్షరం న్యూస్**

బిఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుంది అంటూ బీజేపీ ఎంపీ సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సీఎం రమేష్ ఎప్పుడు బీజేపీలో చేరారని బీజేపీలో సీఎం రమేష్ కు ఉన్న పరపతి ఎంత అని ప్రశ్నించారు కేటీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండిపడ్డారు హైదరాబాదులో తన నివాసంలో పత్రిక సమావేశంలో కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కంచె గచ్చిబౌలి భూముల విషయంలో సీఎం రమేష్ మధ్యవర్తిత్వం వహించి 10వేల కోట్ల రుణాలు ఇప్పించారని అన్నారు దీనికి సీఎం రమేష్ సమాధానం చెప్పకుండా విలీనం అంశం ఎందుకు మాట్లాడుతున్నారని కంచెగచ్చిబౌలి భూముల విషయంలో సీఎం రమేష్ మధ్యవర్తిగా ఉన్నారా లేదా తెలంగాణ ప్రజలకు సీఎం రమేష్ చెప్పాలన్నారు కేటీఆర్ నా ఇంటికి వచ్చి కలిశారని అంటున్న సీఎం రమేష్ నీ కంపెనీ కోసం నీ కాంట్రాక్టుల కోసం అధికారంలో వున్నప్పుడు కేటీఆర్ వెంటపడలేదా అన్నారు బిఆర్ఎస్ ఎన్నటికీ బీజేపీలోనే కాదు ఏ పార్టీలో విలీనం కాదని తెల్చిచెప్పారు ఇప్పటి వరకు బిఆర్ఎస్ బీజేపీతో పొత్తు పెట్టు కోలేదనీ భవిష్యత్ లో బీజేపీతో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి పొత్తు ఉండదన్నారు బిఆర్ఎస్ పార్టీది తెలంగాణ భావజాలం బీజేపీది ఆర్ఎస్ఎస్ భావజాలం అన్నారు నేడు రేవంత్ రెడ్డితో కుమ్మక్కు అయ్యి సీఎం రమేష్ రేవంత్ రెడ్డి ఆఫీస్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని దుయ్యబట్టారు టీడీపి నుంచి రాజ్యసభ ఎంపీ అయ్యి ఈడీ సీబీఐ కేసులకు భయపడి బీజేపీలో చేరిన సీఎం రమేష్ మాటలకు విలులేదన్నారు సీఎం రమేష్ చరిత్ర రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుసన్నారు ఆంధ్రా ఎంపీ అక్కడ ఉన్న కుల పంచాయతీలు తెలంగాణకు తీసుకురావాలని చూస్తున్నారని ఆరోపించారు ఇలాంటి వాళ్ళతో తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు సీఎం రమేష్ ప్రస్తావన చేసిన కమ్మ రెడ్డి సామాజిక వర్గాలకు కేసీఆర్ సీఎంగా వున్నప్పుడు ఉన్న ప్రాధాన్యత ఇప్పుడు ఉందా అన్నారు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ రెడ్డి సామాజిక వర్గాల వారు అత్యధికంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు,ఎంపీలుగా,పార్టీ పదవుల్లో ఉన్నారని బిఆర్ఎస్ పార్టీని అస్థిరపరచాలని రేవంత్ రెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ను సీఎం రమేష్ చదివారన్నారు తెలంగాణ వచ్చాక కేసీఆర్ నాయకత్వానికి అన్ని వర్గాలు మద్దతు తెలిపాయని 2023లో బిఆర్ఎస్ అధికారంలోకి రాకపోయినా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బిఆర్ఎస్ ఎక్కువ సీట్లు గెలిచిందని సెటిలర్స్ కమ్మ,రెడ్డి అన్ని సామాజిక వర్గాల వారు కేసీఆర్ కేటీఆర్ నాయకత్వానికి ఆమోదం తెలిపారని బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్న సామాజికవర్గాల వారిని కేటీఆర్ ఎట్లా తిడతారన్నారు ఏ పార్టీ అధికారంలో ఉంటే వాళ్లకు బ్రోకరిజం చేసే సీఎం రమేష్ మాటలను తెలంగాణ ప్రజలు పట్టించుకోవద్దని బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు.




## సింగరేణి సి.ఎండి బలరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టియుసి నాయకులు - వైస్ ప్రెసిడెంట్ రజాక్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /రుద్రంపూర్/ 29 జూలై/ అక్షరం న్యూస్ :**

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ పర్యావరణ ప్రేమికులు బలరాం ( ఐ.ఆర్.ఎస్ ) పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆధ్వర్యంలో జీకే ఓసీలో వన మహొూత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి.ఎండి బలరాం కు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ వారి బృందం ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రజాక్ మాట్లాడుతూ బలరాం ఐఆర్ఎస్ సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలో క్రియాశీలక పాత్ర పోషించారని తెలియజేశారు. అదేవిధంగా వారు స్వయంగా నిన్నటి వరకు 19775 మొక్కలు నాటడం జరిగిందని ఈరోజు 225 మొక్కలు నాటి సింగరేణిలోనే చరిత్ర సృష్టించి 20,000 మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు అని మాట్లాడారు.అదేవిధంగా కొత్తగూడెం ఏరియాలో నిర్వహించిన వన మహొత్సవంలో భాగంగా గత ఆరేళ్లలో 20 వేలకు పైగా మొక్కలు నాటి సంరక్షిస్తున్న సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్‌కు విశ్వ గురు వరల్డ్ రికార్డు ప్రదానం చేయడం సింగరేణి సంస్థకు గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు విప్లవ రెడ్డి , భీముడు , పోశం శ్రీనివాస్ , క్రాంతి కుమార్ , నాగ మోహన్ , కాసర్ల సమ్మయ్య , మల్లారపు కొమురయ్య , గోపు కుమార్ , సత్తార్ , సీతారామరాజు , భరత్ , లక్ష్మణ్ రాజు , దుర్గా సింగ్ , కనకం కుమారస్వామి , పవన్ , రాజేంద్ర ప్రసాద్ , వసంత్ , కనకరాజు , ప్రసాద్ , కనకం కుమారస్వామి , సాగర్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## మణుగూరు,అశ్వరావుపేట ఆసుపత్రులలో రేపటి నుండి అందుబాటులోకి రానున్న రక్త నిల్వ కేంద్రాలు

### నేడు ఆయా ఆసుపత్రులకి అందిన అనుమతి పత్రాలు

### రక్తం కోసం దూరప్రాంతాలకు వెళ్ళే దుస్థితి నుండి విముక్తి

### స్థానిక శాసనసభ్యుల సూచన మేరకు ప్రత్యేక కృషి చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్,డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమన్వయం తో అనుమతులను సాధించిన వైద్య సిబ్బంది



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 29 జూలై/ అక్షరం న్యూస్ :**

జిల్లాలో కేవలం కొత్తగూడెం భద్రాచలం లో మాత్రమే రక్త నిధి కేంద్రాలు ఉండగా ఇప్పుడు నూతనంగా అశ్వారావుపేట ,మణుగూర్ ఏరియా ఆసుపత్రులలో సైతం రక్త నిల్వ కేంద్రాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాటికి సంబంధించిన లైసెన్స్ కూడా ఆయా ఆసుపత్రులకు లభించింది. అతి త్వరలో ఎల్లందు లో సైతం రక్త నిల్వ కేంద్రం సేవలు రానున్నది.ప్రస్తుతం గర్భిణి స్త్రీలు, సికిల్ సెల్ అనేమియా,తలసేమియా, ఇతర రక్త హీనత తో ప్రతి నెల రక్తం ఎక్కించుకోవాల్సిన వారికి,రోడ్డు ప్రమాదాలు వంటి సందర్భం లో రక్తం కోసం మణుగూరు, అశ్వరావుపేట ఎల్లందు నుండి సమీపంలో కొత్తగూడెం , భద్రాచలం ,సత్తుపల్లి లేదా పాల్వంచ వెళ్ళవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రుల లోనే రక్తం అందుబాటులో ఉంటుంది. తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ చికిత్స అందుతుంది. గోల్డెన్ హావర్ లో చికిత్స ఇచ్చి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది.

# పేదవర్గాల ఆశాజ్యోతి బలరాం నాయక్



### సింగరేణి సీ%డ%ఎండీ శ్రీ బలరాం నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /29 జులై /అక్షరం న్యూస్ :**

సింగరేణి పేదవర్గాల ఆశాజ్యోతి బలరాం నాయక్ అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.మంగళవారం సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్ కు జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు గెస్ట్ హౌస్ లోని ఆయన నివాసానికి వెళ్లి జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్,న్యాయవాది మారపాక రమేష్ కుమార్ లు శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పేద గిరిజన కుటుంబం నుండి పుట్టి,ఎన్నో సామాజిక,ఆర్థిక అడ్డంకులను ధైర్యంగా తట్టుకొని,ఐఆర్ఎస్ అధికారిగా భారత పరిపాలనా వ్యవస్థలో అడుగుపెట్టి,ప్రస్తుతం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యొక్క చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న బలరాం నాయక్ అనిచివేతకు గురైన వర్గాలకు మార్గదర్శకంగా నిలుస్తూ,సమాజంలో న్యాయస్వరూప స్థాపనకు సంకల్పబద్ధంగా పనిచేస్తున్నారని,ఆయన బడుగు,బలహీన,గిరిజన వర్గాల అభ్యున్నతికి చీకటి మధ్య వెలుగుగా మారిన వ్యక్తిత్వమని,ఆయన జీవిత ప్రస్థానం,స్ఫూర్తిదాయకమైన పోరాటం ప్రతీ సామాన్య యువకుడికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సిస్టమ్ లోని పాఠశాలలు,కళాశాలల్లో నూతన సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టి,సామాన్య కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఆయన పాలన కీలక పాత్ర పోషించిందని,దారిద్ర్యంతో ఓటమి పాలవుతున్న ప్రతిభావంతుల్కైన విద్యార్థులకు అవకాశాల వేదికగా సింగరేణి విద్యాసంస్థలను తీర్చిదిద్దారు.విద్యార్హత ఆధారంగా విద్యార్థులకు ఫీజు మాఫీ,వసతి,ఆహారం,ప్రోత్సాహకాలు వంటి అనేక పథకాలను కార్యరూపంలోకి తెచ్చారని బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి కలిగి ఉన్న విజన్ నాయకత్వం ఆయన సొంతమని బలరాం నాయక్ తాను బాబాసాహెబ్ అంబేద్కర్ వారసత్వాన్ని కంటిన్యూ చేస్తూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ,రాజ్యాంగ విలువలకు కట్టుబడి పనిచేస్తున్నారని,సమాజంలో అసమానతలను తొలగించేందుకు,సమానావకాశాలను కల్పించేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమైనదని అన్నారు.

## ఆర్జీ-3 లో పర్యటించిన సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 29 అక్షరం న్యూస్:**
రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1, 2 ఉపరితల గను లను మంగళవారం సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఎం.సి.ఫర్గెయిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి-2 ఉపరితల గని పరిధిలోని ఓ.బి.డంపు పై ఉన్న 65 హెక్టార్ల భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఓసియం-1ఉపరితల గని ఓ.బి.డంప్ పై నాటిన మొక్కలను పరిశీలించారు.ఈ సందర్భంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారికి వివరాలు తెలియజేశారు.
వారితోపాటు డీ.ఎఫ్.ఓ.శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, ఫారెస్ట్ అధికారి బి. కర్ణ, ఎస్టేట్స్ విభాగాధిపతి కె.ఐలయ్య, సర్వే విభాగాధిపతి డి.జనార్ధన రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. రమేష్, పర్యావరణ అధికారులు కిషన్, టి. నాగేశ్వర రావు, జూనియర్ ఫారెస్ట్ అధికారి మేఘన తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## విద్యార్థులకు టై,బెల్టు,బూట్లు స్టేషనరీ,పంపిణీ దాతల ద్వారా బహూకరణ.



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 29/అక్షరం న్యూస్ :**
-మండలంలోని అమీనపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవసరమైన టై బెల్టు బ్యాడ్జి,బూట్లు,నోట్ బుక్స్,ఇతర సామగ్రిని దాతలు పంపిణీ చేశారు.ఎంఈఓ కాలేరు యాదగిరి కాంప్లెక్స్ హెచ్ఎం బి రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు వీటిని అందజేశారు.దాతల వివరాలు :టై, బెల్టు, బ్యాడ్జిల దాత తేలు కుంట్ల సునీత,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఎంపీపీ ఎస్ బలపాల.బూట్లుదాత కంకల పద్మ,మాజీ ఎంపీపీ కేసముద్రం,నోట్ బుక్స్, పెన్సిల్స్,క్రేయాన్,పెన్నుల దాత సాధుల ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ సెక్రెటరీ సాదుల మనోజ్ ఆధ్వర్యంలో టి శ్రీనివాస్ అడ్వకేట్ అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పత్తి వీరస్వామి,సి ఆర్ పి సుల్తానా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోలేటి దామోదర్, మాజీ సీఎం నారాయణస్వామిల భేటీ

### - గాంధీ విగ్రహానికి నివాళులు



**పెద్దపల్లి రూరల్ జూలై 29 అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ కోలేటి దామోదర్ ఈరోజు పుదుచ్చేరిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి, నారాయణస్వామిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దామోదర్, నారాయణస్వామిని శాలువాతో సత్కరించి ఘనంగా గౌరవించారు.అనంతరం, కోలేటి దామోదర్, కోలేటి శ్రీనివాస్ నారాయణస్వామితో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

## ట్రంప్‌తో విభేదాలు..

## ఆ పోస్టులు చాలాదూరం వెళ్లాయంటూ మస్క్ పశ్చాత్తాపం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. నిన్నమొన్నటి వరకూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన వీరిద్దరూ ఇప్పుడు సామాజిక మాధ్యమాల వేదికగా మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. ట్రంప్‌తో విభేదాలపై బిలియనీర్ తాజాగా స్పందించారు.ఈ మేరకు పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. గతవారం అధ్యక్షుడు ట్రంప్ గురించి తాను చేసిన కొన్ని పోస్టులు చాలా దూరం వెళ్లాయన్నారు. అందుకు తాను చింతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో మస్క్ ఓ పోస్టు పెట్టారు. 'గత వారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి నేను చేసిన పోస్టులు చాలా దూరం వెళ్లాయి. అందుకు నేను చింతిస్తున్నాను' అంటూ అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.కాగా, ఇటీవలే ట్రంప్ యంత్రాంగం తెచ్చిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను మస్క్ వ్యతిరేకించడంతోనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ బిల్లు విషయంలో ట్రంప్‌పై మస్క్ నేరుగానే విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను అభిశంసించి, ఆ స్థానంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందని, అందుకే దానిని ఆయన బయటపెట్టడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు.గ్ బ్యూటిఫుల్ బిల్ వ్యవహారంలో మస్క్ తీరుతో తాను విసిగిపోయానంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతేకాదు, 'మా బడ్జెట్‌లో నిధులను, బిలియన్ల కొద్దీ డాలర్లను ఆదా చేయాలంటే సులభమైన మార్గం ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ సబ్సిడీలను, కాంట్రాక్టులను రద్దు చేయడమే' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో టెస్లా షేర్లు 14.3 శాతం నష్టపోయి, 150 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. ఒకే రోజు ఇంత గరిష్ట స్థాయిలో నష్టపోవడం టెస్లా చరిత్రలో ఇదే ప్రథమం. ఇది జరిగిన కొద్ది సేపటికి ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించాలంటూ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'?అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొదటి విడత రూ 1 లక్ష జమ

### లబ్ధిదారులకు అకౌంట్ స్టేట్మెంట్లు ఇచ్చిన అంబటి మహేందర్ రెడ్డి



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 29/అక్షరం న్యూస్ :-**
సప్పిడి గుట్ట గ్రామపంచాయతీ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంది రమ్మ ఇండ్ల పథకం క్రింద 6 గురు లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను మంజూరు చేయగా 4 గురు లబ్ధిదారులు బానోతు నీలా,సపావట్ కౌంసల్య, బానోతు రజిత,తేజావత్ కాంతమ్మ లు బేస్మెంటు బెడ్ నిర్మాణం పూర్తి అయి వారి ఎకౌంట్లో మనిషికి లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద జమ చేయడం జరిగింది.జమ అయిన లక్ష రూపాయలకు సంబంధించిన వారి ఎకౌంట్ స్టేట్ మెంటును లబ్ధిదారులకు ఇస్తూ విషయాన్ని చెప్పిన కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి వి వినయ్ కుమార్,ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మహబూబాబాద్,శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బద్రు నాయక్,బానోత్ వాలు, రవీందర్, లచ్చిరాం,లాలు, సుమన్ పాల్గొన్నారు.

## ఘనంగా సినారే జయంతి వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 29/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం తెలుగు కవి సి.నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సినారే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అనేక కవితలు, పాటలు,వ్యాసాలు రచించి తెలుగు భాషా సాహిత్య అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.సినారె రచించిన విశ్వంబర కావ్యానికి 1988లో జ్ఞానపీఠ పురస్కారం పొందాడన్నారు.1970లో పద్మశ్రీ, 1992లో పద్మభూషణ్ అవార్డులు కూడా అందుకున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వండే నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోండి.

**› ఏఐసిటియూ జిల్లా కార్యదర్శి వెంకన్న, రామ మోహన్ చారి డిమాండ్**

మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 29/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి అదేవిధంగా కేసముద్రం విలేజ్ పాఠశాల లలో మధ్యాహ్న భోజనం వంటలు వండే కార్మికుల వద్దకు ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహనా చారి లు వెళ్లి సర్వే చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము వంట నిర్వాహకులకు ఉచిత వంట గ్యాస్ ఇవ్వాలని కట్టెలతో వంట లు వండడం మూలంగా వారి యొక్క కళ్ళు దెబ్బతింటున్నాయని వారు అన్నారు.అంతేకాకుండా ప్రతి నెల నెల వంట బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వము అట్టి బిల్లులను నెలనెల ఇవ్వకపోవడం మూలంగా అప్పుల పాలు అవుతున్నారని వడ్డీలు తెచ్చి వంటలు వండే పరిస్థితి వస్తున్నదని కాబట్టి ప్రభుత్వము నెల నెల బిల్లులు చెల్లించాలని వారు అన్నారు. వీరి యొక్క సమస్యల సాధన కోసం పోరాటాలు చేపడతామని వారు తెలియజేశారు.ఇందులో పాల్గొన్నవారు బొల్లి రాజమ్మ, ఎ లబోయిన సుభద్ర ,సు కుణమ్మ,కీర్తి సరిత,ఎండి అలీమా,వెన్ను సారమ్మ, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల ముందే టికెట్ కన్ఫమేషన్..

### వెయిటింగ్ లిస్టు ప్యాసింజెర్లకు రైల్వేశాఖ గుడ్ న్యూస్




న్యూఢిల్లీ: రైలు ప్రయాణికులకు రిజర్వేషన్ టికెట్ కన్ఫర్మేషన్ ఇప్పుడు రైలు బయలుదేరడానికి కేవలం నాలుగు గంటల ముందే తెలుస్తోంది. అయితే వెయిటింగ్ లిస్టులో ఉన్న ప్రయాణికులకు తమ టికెట్ కన్ఫర్మేషన్ గురించి రైలు బయలుదేరడానికి 24 గంటల ముందే లిస్టును తయారు చేసే ప్రక్రియపై రైల్వేశాఖ(%ఖఅశ్రీఋఎం%) ట్రయల్స్ నిర్వహిస్తున్నది. దీనిపై రైల్వే మంత్రిత్వశాఖ బుధవారం ప్రకటన చేసింది. పైలెట్ పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్లు అధికారులు చెప్పారు.ఒకవేళ ప్రయాణికుల నుంచి పాజిటివ్ స్పందన వస్తే, అప్పుడు ఈ విధానాన్ని అమలు చేసే అవకాశం ఉంటుందని రైల్వేశాఖ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. 24 గంటల ముందే చార్ట్ ప్రిపరేషన్‌పై పైలెట్ ప్రాజెక్టును బికనీర్ డివిజన్‌లో చేపడుతున్నారు. ప్రస్తుతం 4 గంటల ముందు చార్ట్ ప్రిపరేషన్ జరుగుతున్నా.. ఆ సమయానికి 24 గంటలకు పెంచనున్నట్లు తెలస్తోంది. రైల్వే బోర్డు ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ దీనిపై మాట్లాడారు. వెయిటింగ్ లిస్టు కేటగిరీలో ఉన్న ప్రయాణికులు తమ ప్రయాణం గురించి ఆందోళన చెందుతున్నారని, వాళ్లను దృష్టిలో పెట్టుకుని 24 గంటల ముందే టికెట్ కన్ఫర్మేషన్ చేస్తున్నట్లు చెప్పారు.ఒకవేళ టికెట్ కన్ఫర్మ్ అయితే, ఆ ప్యాసింజెర్ టికెట్‌ను రద్దు చేస్తే అప్పుడు అతను ఎక్కువ అమౌంట్ కోల్పోయే ప్రమాదం ఉంది. క్యాన్సలేషన్ పాలసీ ప్రకారం రైలు బయలుదేరడానికి 12 నుంచి 48 గంటల మధ్య కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేస్తే, అప్పుడు టికెట్ అమౌంట్‌పై 25 శాతం మాత్రమే వెనక్కి ఇచ్చేస్తారు.

# టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారా?




జీవిత లక్ష్యాలను సాధించే క్రమంలో డబ్బును ఎలా వినియోగించాలనే ప్రణాళిక చాలా కీలకం. ఈ క్రమంలో ప్రతిఒక్కరి ప్రణాళికలో ఉండాల్సింది జీవిత బీమా.మనపై ఆధారపడిన వారికి ఆర్థిక రక్షణ కల్పించే ఏర్పాటు చేయడం మన బాధ్యత. అందుకే, సరైన టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ఎంచుకోవడం చాలా ముఖ్యం. మరి ఇలాంటి పాలసీలను తీసుకునేటప్పుడు కొన్ని కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవేంటో చూద్దాం..మీ బాధ్యతలకు సరిపోయేలా..టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు మీ ఆర్థిక బాధ్యతలను ఒకసారి క్షుణ్ణంగా సమీక్షించుకోవాలి. రుణాలు, కుటుంబ ఖర్చులు, భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాల వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. కుటుంబంలో ఆర్జించే వ్యక్తికి అనుకోకుండా ఏదైనా జరిగితే.. ఇతర సభ్యులకు ఆర్థిక భోరసా ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలో ద్రవ్యోల్బణాన్ని కూడా లెక్కలోకి తీసుకొని.. ఎంత మొత్తమైతే కుటుంబ బాధ్యతలకు సరిపోతుందో చూసుకోవాలి. పాలసీ కవర్ ఆ మొత్తానికి సరిపోయేంత ఉండాలి.నిబంధనలను అర్థం చేసుకోవాలి..పాలసీ పత్రాలను లోతుగా చదివి అర్థం చేసుకోవాలి. అందులోని నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన ఉండాలి. ఏయే సందర్భాల్లో పాలసీ క్లెయిమ్‌ను తిరస్కరిస్తారో కూడా తెలుసుకోవాలి. అలాగే క్లెయిం సెటిల్‌మెంట్ ప్రక్రియ, ప్రీమియం చెల్లింపుల వ్యవధి, పాలసీ కాలపరిమితి వంటి కీలక అంశాలను కచ్చితంగా అడిగి తెలుసుకోవాలి. ఎలాంటి సందేహాలున్నా ముందే నివృత్తి చేసుకోవాలి.మంచి బీమా సంస్థ..మంచి బీమా సంస్థను ఎంచుకోవడం చాలా కీలకం. మార్కెట్‌లో పేరున్న పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలను ఎంచుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తుంటారు. క్లెయిం సెటిల్‌మెంట్ రేషియో, కస్టమర్ల రివ్యూల వంటి ఆధారంగా కంపెనీని సెలెక్ట్ చేసుకోవచ్చు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించే వాటికే ప్రాధాన్యం ఇవ్వాలి.ప్రీమియం, ప్రయోజనాలు.. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న కంపెనీల్లో మెరుగైన ప్రీమియం, ప్రయోజనాలు ఇస్తున్న కంపెనీలేవో తెలుసుకోవాలి. అందుకోసం ఆన్‌లైన్‌లో సెర్చ్ చేయొచ్చు. అయితే, తక్కువ ప్రీమియం ఉంది కదా అని ఏదో ఒక కంపెనీని ఎంచుకోవడం సరికాదు. తక్కువ ప్రీమియం ఉన్నంత మాత్రాన అది మీకు సరిపోతుందని చెప్పడానికి వీల్లేదు. రైడర్ల వంటి అదనపు ప్రయోజనాలు ఉండేలా చూసుకోవాలి. ప్రీమియం అందుబాటులో ఉండడంతో పాటు మీ అవసరాలన్నింటికీ సరిపోయేలా పాలసీ సమగ్రంగా ఉండడం చాలా ముఖ్యం.


**సరైన సమాచారం ఇవ్వాలి..**

పాలసీ తీసుకునేటప్పుడు కంపెనీకి సరైన సమాచారం ఇవ్వడం చాలా కీలకం. ఏదైనా దాచారంటే క్లెయిం సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఆరోగ్య సమస్యలు, అలవాట్లు సహా సంబంధిత సమాచారమంతా అందజేయాలి. పాలసీ తీసుకునేటప్పుడు నిజాయతీగా ఉండడం అవసరం.రైడర్లతో సమగ్రత..టర్మ్ ఇన్సూరెన్స్ సమగ్రంగా ఉంటుందనే గ్యారంటీ లేదు. కచ్చితంగా రైడర్లను జత చేసుకోవాల్సి రావొచ్చు. క్రిటికల్ ఇల్‌నెస్, యాక్సిడెంటల్ డెత్ బెనిఫిట్, శాశ్వత అంగవైకల్యం సమయంలో ప్రీమియంలో రాయితీ వంటి అదనపు రైడర్లను జత చేసుకుంటే పాలసీ సమగ్రంగా ఉంటుంది.అప్పుడప్పుడూ సమీక్షించండి..జీవితం ముందుకు వెళ్తున్న కొద్దీ అవసరాలు, లక్ష్యాలు, ఆదాయం మారుతుంటాయి. అందుకే టర్మ్ పాలసీని అప్పుడప్పుడు సమీక్షించుకోవాలి. మీ అవసరానికి అనుగుణంగా ఉందో.. లేదో.. చూసుకోవాలి. లేదనుకుంటే తగిన మార్పులు చేసుకోవాలి. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కంపెనీలు సైతం పాలసీల్లో కొత్త ఫీచర్లను తీసుకొస్తుంటాయి. వాటిని తెలుసుకుంటూ ఉండాలి. మీకు అవసరమనుకుంటే వెంటనే వాటిని మీ పాలసీకి జత చేసుకోవాలి. టర్మ్ ఇన్సూరెన్స్‌ని కొనుగోలు చేసేటప్పుడు ఈ ఏడు అంశాలను పరిగణనలోకి తీసుకోండి. తద్వారా మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే దిశగా మెరుగైన పాలసీని ఎంచుకునేందుకు అవకాశం ఉంటుంది.



# బిజినెస్

## 3డీ వీడియో షూట్.. జర్నల్ యాప్‌తో కొత్త అప్‌డేట్



ఐఓఎస్ 17.1.2ను అప్‌డేట్ చేసుకొని కనీసం రెండు వారాలు గడవలేదు. అప్పుడే యాపిల్ 17.2ను విడుదల చేసింది.ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా దీన్ని తీసుకురావడం గమనార్హం. అయితే, ఈ అప్‌డేట్ మాత్రం సర్‌ప్రైజ్ ఏమీ కాదు. గత కొన్ని రోజులుగా బీటా రిలీజ్‌లు వస్తూనే ఉన్నాయి. కానీ, అనుకున్న దాని కంటే ముందు తీసుకురావడమే ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఏయే ఫోన్లకు..సెప్టెంబర్‌లో ఐఓఎస్ 17 అప్‌డేట్ విడుదలైంది. దీని తరహాలోనే తాజాగా తీసుకొచ్చిన 17.2 సైతం 2018, ఆ తర్వాత విడుదలైన ఐఫోన్లన్నింటికీ వర్తిస్తుంది. అంటే ఐఫోన్ ఎక్స్ఎస్, ఐఫోన్ 11, ఐఫోన్ 12, ఐఫోన్ 13, ఐఫోన్ 14, ఐఫోన్ 15 సిరీస్‌లన్నింటిలోనూ కొత్త అప్‌డేట్ పనిచేస్తుంది. ఐఫోన్ ఎస్ఈ సెకండ్, థర్డ్ జనరేషన్ మోడల్స్‌లోనూ 17.2ను అప్‌డేట్ చేసుకోవచ్చు.ఎలా చేసుకోవాలి..ఐఫోన్ సెట్టింగ్స్ యాప్‌లోకి వెళ్లి జనరల్‌పై క్లిక్ చేయాలి. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను ఎంచుకోవాలి. ఆటోమేటిక్ అప్‌డేట్స్‌ను ఆన్ చేస్తే కొత్త అప్‌డేట్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి డౌన్‌లోడ్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. పూర్తయిన తర్వాత ఇన్‌స్టాల్‌పై క్లిక్ చేస్తే మీ ఐఫోన్ కొత్త ఓఎస్‌తో సిద్ధమైపోతుంది.కీలక మార్పులివే..బగ్ ఫిక్స్‌లు, సెక్యూరిటీ ప్యాచ్‌లతో వచ్చిన గత కొన్ని అప్‌డేట్లతో పోలిస్తే 17.2లో కొత్త ఫీచర్లు చాలా ఉన్నాయి.కొత్త అప్‌డేట్లలో జర్నల్ యాప్ చెప్పుకోదగినది. ఎప్పటికప్పుడు మీకు నచ్చిన నోట్స్‌ను రాసుకొనేలా.. పైగా కేవలం యూజర్లకు మాత్రమే కనిపించేలా దీన్ని రూపొందించారు.మరో ఆసక్తికరమైన ఫీచర్ స్పేషియల్ వీడియో షూటింగ్. ఈ ఫీచర్‌ను ఉపయోగించి షూట్ చేసిన వీడియోలను '3డీ'లో చూడొచ్చు. ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్‌లో మాత్రమే ఇది పనిచేస్తుంది. యాపిల్ తీసుకురానున్న కొత్త ప్రోడక్ట్ 'విజన్ ప్రో హెడ్‌సెట్'కు అనుగుణంగా ఈ స్పేషియల్ వీడియో షూట్ ఫీచర్‌ను రూపొందించినట్లు స్పష్టమవుతోంది.ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్‌లో ఇచ్చిన యాక్షన్ బటన్‌కూ కొత్త ఫీచర్‌ను జత చేశారు. ఇకపై దీన్ని ట్రాన్స్‌లేట్ కోసమూ వాడుకోవచ్చు. ఫలితంగా ప్రత్యేకంగా యాప్ తెరవకుండానే విదేశీ భాషల్లో సంభాషణలు కొనసాగించొచ్చు.మెసేజెస్ యాప్‌లో స్టిక్కర్, మెమోజీ సహా కొన్ని కీలక అప్‌డేట్లను ఇచ్చారు.పది రోజుల వాతావరణ పరిస్థితులు.. వర్షం వచ్చే అవకాశం ఉంటే.. ఎంత మేర కురవొచ్చు వంటి వివరాలు తెలుసుకునేలా వెదర్ యాప్‌ను అప్‌డేట్ చేశారు. వీటితో పాటు ఎయిర్‌డ్రాప్, యాపిల్ మ్యూజిక్, డిజిటల్ క్లాక్, కీబోర్డ్ వంటి వాటిలోనూ కీలక మార్పులు చేశారు. ఎప్పటిలాగే కొన్ని సెక్యూరిటీ అప్‌డేట్లను కూడా ఇచ్చారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం


## శొంఠి లేదా అల్లం చలికాలంలో ఏది తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరమో తెలుసుకోండి



అల్లం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మీకు తెలిసి ఉండాలి, అయితే పొడి మరియు తాజా అల్లం మధ్య తేడా ఏమిటో మీకు తెలుసా?ఎండు అల్లం లేదా శొంఠి మరియు తాజా అల్లం రెండింటినీ శీతాకాలంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. తాజా మరియు పొడి అల్లం ఆహారం, టీ మరియు శీతాకాలపు లడ్డూలలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. ఈ రెండు రకాల అల్లం అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు ఆహారంలో చేర్చుకోవాలి. కొంతమంది తాజా అల్లం ఎక్కువగా ఉపయోగిస్తే, మరికొంత మంది ఎండు అల్లం(శొంఠి)ని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ రెండింటిలో ఏది ఉపయోగించడం మంచిదని మీరు కూడా ఆలోచిస్తుంటే, మీ గందరగోళాన్ని ఇప్పుడే క్లియర్ చేసుకోండి.అల్లం గురించి అందరికీ తెలిసిందే. ఇది ఏడాది పొడవునా ఇళ్లలో ఉపయోగించబడుతుంది. ఫ్రెష్ అనేది అల్లం మొక్క యొక్క మూలాన్ని సూచిస్తుంది, అది ఏ విధంగానూ ఎండబెట్టబడదు లేదా ప్రాసెస్ చేయబడదు. ఇది సాధారణంగా అల్లం టీని తయారు చేయడానికి లేదా దాని ఆరోగ్య ప్రయోజనాల కోసం గ్రేవీస్ లేదా స్మూతీస్‌లో చేర్చడానికి కూడా ఉపయోగిస్తారు.కడుపు సంబంధిత సమస్యలను తొలగించడంలో అల్లం సహాయపడుతుంది. అల్లం కడుపులో గ్యాస్, అజీర్ణం మరియు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.అల్లం తీసుకోవడం వల్ల వికారం లేదా వాంతులు వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.అల్లంలో ఉండే లక్షణాలు జలుబు, దగ్గు మరియు జలుబు వంటి సమస్యలకు చికిత్స చేయడంలో కూడా సహాయపడతాయి.అల్లం కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది.ఆర్థరైటిస్‌లో అల్లం కూడా చాలా మేలు చేస్తుందని రుజువు చేస్తుంది.డయాబెటిక్ రోగులకు అల్లం రసం ప్రయోజనకరంగా ఉంటుంది. అల్లం రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది.మరోవైపు, పొడి అల్లం లేదా గ్రౌండ్ అల్లం, తాజా అల్లం రూట్‌ను ఎండబెట్టి మెత్తగా పొడిగా చేసి తయారు చేస్తారు. ఇది తాజా అల్లం కంటే తేలికపాటి పసుపు రంగు మరియు మరింత తీవ్రమైన రుచిని కలిగి ఉంటుంది. డ్రై అల్లం తరచుగా సాంప్రదాయ వైద్యంలో కూడా ఉపయోగించబడుతుంది. చలికాలంలో శరీరానికి కావలసిన వంటలు మరియు స్వీట్లలో కూడా పొడి అల్లం ఉపయోగించబడుతుంది. ఎండు అల్లం స్వభావం చాలా వేడిగా ఉంటుంది. అందువలన, ఇది తరచుగా శీతాకాలంలో ఉపయోగించవచ్చు. పొడి అల్లం టీ లేదా కూరగాయలు మొదలైన వాటికి జోడించడం ద్వారా తినవచ్చు.జలుబు మరియు దగ్గు చికిత్సలో పొడి అల్లం ప్రయోజనకరంగా ఉంటుంది.ఎండిన అల్లం గొంతు నొప్పిని నయం చేయడానికి కూడా ఉపయోగించవచ్చు.ఎండు అల్లం కీళ్ల నొప్పులకు ఆయుర్వేద ఔషధంగా కూడా ఉపయోగించబడుతుంది.పొడి అల్లం తీసుకోవడం వల్ల మీకు తాజాదనం మరియు శక్తి లభిస్తుంది. చలికాలంలో మీ ఆహారంలో ఎండు అల్లం చేర్చుకోవడం వల్ల మీ శరీరం చురుకుగా ఉంటుంది.

## ఒక చపాతీలో ఎంత ప్రోటీన్ ఉంటుందో తెలుసా?

**- చపాతీ మరింత ఆరోగ్యంగా ఉండాలంటే..!**



చపాతీ లేదా రోటీ వంటి భారతీయ వంటలు గోధుమ పిండిని ఉపయోగించి తయారు చేస్తారు. రొట్టె పరిమాణం మరియు మందం ఒక చపాతీలో ఎంత ప్రోటీన్ కలిగి ఉందో ప్రభావితం చేస్తుంది, అయితే 6-అంగుళాల వ్యాసం కలిగిన చపాతీలో సాధారణంగా 3-4 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది.చపాతీలో ప్రోటీన్ కంటెంట్ ఇతర ఆహారాల కంటే ఎక్కువగా లేనప్పటికీ, సమతుల్య ఆహారం కోసం ఇది పోషకాహారాన్ని అందిస్తుంది. ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలకు మంచి మూలం కావడమే కాకుండా, గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్ మరియు అనేక రకాల క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో గోధుమ పిండి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.చపాతీ ఇతర రకాల బ్రెడ్ లేదా పాస్తా లేదా వైట్ బ్రెడ్ వంటి శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్‌ల కంటే ఆరోగ్యకరమైన ఆహార ఎంపికగా ఉంటుంది, ఇవి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం.అదనంగా, చపాతీని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవాలి, ఇందులో మీ శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు లభిస్తాయని నిర్ధారించుకోవడానికి వివిధ రకాల ఆహారాలు ఉంటాయి.

**చపాతీలో పోషకాలు**

6 అంగుళాల చపాతీలో నాలుగు గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. మీరు అధిక బరువుతో ఉంటే వాటిని తినడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒక నూనె లేని చపాతీలో 102 కేలరీలు, 4 గ్రాముల ప్రోటీన్ మరియు 22 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. 802 సోడియం, 122 పొటాషియం, 3 గ్రా డైటరీ ఫైబర్, 5 కొవ్వు మరియు 0 కొలెస్ట్రాల్ ఉన్నాయి.చాలా దుకాణాల్లో కొనుగోలు చేసిన పిండిలో గోధుమ ప్రోటీన్ తొలగించబడింది. ధాన్యపు పిండిని వాడితే చపాతీలో ప్రోటీన్లు చాలా తక్కువగా ఉంటాయి. మీ బ్రెడ్‌ను ఆరోగ్యంగా పోషకమైనదిగా చేయడానికి దానికి ఏయే పదార్థాలను జోడించాలో మరింత చూద్దాం.

## దుమ్ముతో తిప్పలా?



పండగ వేళ.. ఇల్లంతా మెరిసేలా చేస్తాం. అసలే దుమ్ముతో పని! తుమ్ములు, దగ్గు.. అలర్జీల సమస్యలా? ఈ చిట్కాలను పాటించేయండి.గోరువెచ్చని నీటిలో తేనె కలిపి, రోజుకు రెండు మూడు సార్లు తాగండి. ఉపశమనం దొరుకుతుంది. దుమ్ము కాస్త లోపలికి వెళ్లిందంటే తుమ్ములు మొదలవుతాయి కొందరిలో! నిమ్మ, సిట్రస్ ఫలాలను ఎక్కువగా తీసుకోండి. వీటిల్లోని విటమిన్ సి అలర్జీలను దూరం చేస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి సమస్యను అదుపులోకి తెస్తుంది. గుమ్మడిలో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లూ దగ్గు నుంచి ఉపశమనమిస్తాయి.లి పుదీనా ఆకులతో టీ చేసుకొని రోజులో మూడుసార్లు తాగండి. ఇందులో పంచదారకు బదులుగా బెల్లం లేదా తేనె వేసుకోవాలి. కాస్త నిమ్మరసమూ చేర్చుకుంటే రుచి బాగుంటుంది. పుదీనాలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, మెంతాల్ గుణాలు తుమ్ములు, ముక్కు దురద వంటివి తగ్గిస్తాయి. దుమ్ము కారణంగా వచ్చే తుమ్ములు, ముక్కు కారడాన్నీ తగ్గిస్తాయి. యూకలిప్టస్ ఆయిల్‌లో యాంటీ మైక్రోబియల్ గుణాలుంటాయి. ఇది తుమ్ములనే కాదు.. ఆగకుండా వచ్చే దగ్గు నుంచీ ఉపశమనం కలిగిస్తుంది. అర స్పూను కొబ్బరి నూనెలో 3, 4 చుక్కల యూకలిప్టస్ ఆయిల్ కలిపి గొంతు, గుండె మీద రాస్తే సరి. వేడి నీటిలో కొన్ని చుక్కలు వేసి, ఆవిరి పీల్చినా ఉపశమనం ఉంటుంది. అలర్జీ లక్షణాలు కనిపించినప్పుడు ఆహారంలో ఎక్కువ మొత్తంలో నెయ్యిని చేర్చుకోండి. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా సమస్యను తగ్గిస్తాయట.

## మేకప్.. ఇవి లేకున్నా ఓకే!



సాధారణంగా మేకప్ అనగానే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు మన దగ్గర ఉండాల్సిందే అని భావిస్తారు కొంత మంది. అయితే ఈ అభిప్రాయం అంత సరైనది కాదంటున్నారు నిపుణులు.కొన్ని రకాల ఉత్పత్తులు లేకపోయినా సౌందర్య పోషణలో వచ్చే లోటేమీ ఉండదంటున్నారు. మేకప్ వేసుకునే క్రమంలో ప్రైమర్, కన్సీలర్, బ్లష్, హైలైటర్.. ఇలా చాలా ఉత్పత్తులు వినియోగిస్తుంటారు. అయితే వీటన్నింటికి బదులుగా కాస్త ప్రైమర్ రాసుకొని సాధారణ టాల్కమ్ పౌడర్ వేసుకున్నా మంచి లుక్‌ని సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. వెంటనే ఉపయోగించే విధంగా ఫేస్‌మాస్కుల్ని కొంతమంది బయటి నుంచి కొనుగోలు చేస్తారు. నిజానికి వాటి కంటే ఎవరి చర్మతత్వాలకు అనుగుణంగా వారు వీటిని ఇంట్లోనే తయారుచేసుకోవడం వల్ల చర్మానికి హాని కలగదు. ఖర్చూ కలిసొస్తుంది. బరువు తగ్గిన వారు, బాలింతలకు చర్మంపై స్ట్రెచ్‌మార్క్స్ రావడం సహజమే! అయితే ఇందుకోసం యాంటీ-స్ట్రెచ్‌మార్క్స్ క్రీమ్ కొనాల్సిన అవసరం లేదు. దానికి బదులు కొకోవా బటర్, పెట్రోలియం జెల్లీ, మాయిశ్చరైజర్.. వంటివీ సమాన ఫలితాల్నిస్తాయంటున్నారు నిపుణులు. కంటికి కాటుకే అందం.. కాబట్టి అదొక్కటి కిట్‌లో ఉంచుకుంటే సరిపోతుంది. ఇక మరీ అత్యవసరం కాకపోతే ఐషాడో, ఐలైనర్, ఐబ్రో ఉత్పత్తులు.. వంటివన్నీ కొనకపోవడమే మంచిది. తద్వారా వాటిలోని రసాయనాల ప్రభావం కంటిపై పడకుండా జాగ్రత్తపడచ్చు. దాంతో పాటు ఖర్చూ తగ్గించుకోవచ్చు.

# బాలింత మృతి...

- వైద్యం వికటించడం వల్లనే నా భార్య మరణం
- మృతురాలు భర్త పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- పెద్దపల్లి జిల్లా కేంద్ర ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన





పెద్దపల్లి ప్రతినిధి జులై 29 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న మత్తమఱ్రి ఉమాదేవి 26 అనే బాలింత స్త్రీ మంగళవారం మధ్యాహ్నం మరణించింది.

వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఉమాదేవి మరణించిందని ఆమె బంధువులు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కాగా ఈ విషయమై ఉమాదేవి భర్త వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తన భార్య మృతి చెందిందని పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

మృతురాలు భర్త బంధువుల కథనం ప్రకారం ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

ప్రసవ వేదనతో గత కొద్ది రోజుల కిందట ఉమాదేవి పెద్దపల్లి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చేరారు. ఆమె గత ఐదో రోజుల కిందట రెండవ కాన్పు లో బిడ్డకు జన్మనిచ్చింది.

మంగళవారం ఉదయం దురద తీవ్రంగా ఉందని డ్యూటీ డాక్టర్ ను సంప్రదించగా, ఉమాదేవికి దురద నివారణ కోసం ఇంజక్షన్ ఇచ్చారు. ఇంజక్షన్ చేయడం ద్వారా అది వికటించి కొద్దీ సమయానికి శరీరం అంత వాపులతో నిండిపోయి స్పృహను కోల్పోవడం జరిగింది.

ఈ విషయమై ఆసుపత్రికి సూపర్ ఇండెంట్ డాక్టర్ శ్రీధర్ను సంప్రదించగా ఇలాంటి సమయంలో పురుగు కుట్టడం, కలుషిత ఆహారం తినడం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. వైద్యం అందించి నివారణకు చర్యలు తీసుకుంటామని మొదట హామీ ఇచ్చారు. ఆ తర్వాత పరిస్థితి విషమించడంతో ఉమాదేవిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు.

అయితే అప్పటికే ఉమాదేవి మరణించినట్టు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను నిర్ధారించారు.

ఉమాదేవి మృతి విషయంపై మంగళవారం ఉదయం నుండి హైడ్రామా నడిచింది. బలమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఉమాదేవి మృతితో పెద్ద ఎత్తున ఆందోళన జరగవచ్చని భావించిన పోలీసులు మధ్యాహ్నం నుండి ఆసుపత్రి ఎదుట బందోబస్తు ఏర్పాటు చేశారు.

సాయంత్రం నుండి తెలుగువాడ నుండి ఎవరు బయటకు రాకుండా పోలీసులు కట్టు దిట్టంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని ఉమాదేవి బంధువులు జిల్లా కలెక్టర్ న కోరుతున్నారు.

## హైస్కూల్ లో హెడ్ బాయ్ హెడ్ గర్ల్ స్పోర్ట్స్ కెప్టెన్ మరియు హౌస్ క్యాప్టెన్లుగా అజ్విత్ శ్రీవల్లి శరణ్య రెడ్డి లు ఎన్నిక



ఓదెల/ పెద్దపల్లి జూలై 29(అక్షరం న్యూస్)

పోత్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు పాఠశాలలో వివిధ హెూదాల్లో ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్ హెడ్ గర్ల్ స్పోర్ట్స్ కెప్టెన్ హౌస్ క్యాంపెన్స్ కు ఎన్నికల నిర్వహించగా హెడ్ బాయ్ గా అజ్విత్ మరియు హెడ్ గర్ల్ గా ఉడుత శ్రీవల్లి మరియు స్పోర్ట్స్ కెప్టెన్ గా హాల్లో సరైన రెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎన్నికైన విద్యార్థుల చేత హౌస్ కెప్టెన్లతో ప్రమాణస్వీకారం చేయించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు దాని వినియోగం ఎలా వినియోగించాలని దానితోటి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి విద్యార్థుల్లో అన్ని అంశాలలో పోటీ తత్వం పెరగడానికి క్రీడల్లో అసెంబ్లీ ఆక్టివిటీస్ కాంపిటీషన్ తదితర అంశాల్లో పెంపొందించడానికి ఇలాంటి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అన్నారు కార్యక్రమాలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కుబేర సినిమా యూనిట్ సభ్యులను సన్మానించిన ఆకుల మహేందర్



ఓదెల/పెద్దపల్లి జూలై 29(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలో ఈవల శ్రీనివాస్ సార్ ప్రొడక్షన్ వారి కుబేర సినిమా నా కొడకా కవర్ సాంగ్ రిలీజ్ కార్యక్రమంలో భాగంగా ప్రొడ్యూసర్ శ్రీరాములు శ్రీనివాస్ డిఓపి తోట శ్రీనివాస్ పటేల్ కే రమేష్ నంద చైల్డ్ ఆర్టిస్ట్ అభిజిత్ మరియు ఇతర సభ్యులను మంగళవారం ఓదెల మండల కేంద్రంలో ట్రైలర్ రిలీజ్ సందర్భంగా పలువుని అభినందించారు ఈ సందర్భంగా శాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో సినిమా పాటకి మంచి స్పందన రావాలని భవిష్యత్తులో ఈ టీం మరిన్ని పాటలు చిత్రీకరించి మంచి మంచి సినిమాలు తీసేందుకు ఆ మల్లికార్జున స్వామి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆకుల మహేందర్ తో పాటు పలువురు సినిమా ఆర్టిస్టులు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీలు



ఓదెల/ పెద్దపల్లి జూలై 29(అక్షరం న్యూస్) ఓదెల మండలం లోని గుంపుల పోత్క పల్లి గ్రామంలో ఎరువుల దుకాణాలను అకస్మిక తనకి చేసిన మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఈ సందర్భంగా ఎరువుల దుకాణంలో గోదాం లో ఉన్న యూరియా నిలువలను పరిశీలించారు ప్రస్తుతం ఎరువుల దుకాణంలో యూరియా కొడతా ఉన్నందున ప్రతి దుకాణంలో ఆధార్ కార్డు పై యూరియా సరఫరా జరుగుతున్న నేపథ్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ,డీలర్స్ ఎరువుల అమ్మకాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు రైతులకు ఇవ్వాలి అన్నారు. రైతులకు రషీద్ ఇవ్వడం, రికార్డ్స్ సరిగా నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎరువుల దుకాణాల పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అని అన్నారు. , మండలం లో ప్రస్తుతం 210 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి అని, ప్రతి రోజు యూరియా స్టాక్ మండలానికి వస్తుంది అని రైతులకి ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. రైతులు ప్రస్తుతం వారి అవసర నిమిత్తం డోస్ ల వారిగా ఎరువులు తీసుకోవాలని సూచించారు. పంట మొదటి దశ లో డోస్ గా యూరియా వేసుకొని, తదుపరి నత్రజని డోసు లను ద్రవ రూప ఎరువులైన " నానో యూరియా" పిచికారి చేసుకోవాలి అన్నారు. నానో యూరియా ద్వారా పంట కి అవసరం అయిన నత్రజని పూర్తి గా అందుతుంది అని తెలిపారు.

## పెద్ద టాక్లి గ్రామంలో మంజూరైనా రేషన్ స్లిప్పులు అందజేత





మద్నూర్ /జూలై 29 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )

డోంగ్లీ మండలం పెద్ద టాక్లి గ్రామంలో మంజూరైనా నూతన రేషన్ కార్డు స్లిప్పులు అందజేయడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విలాస్ గైక్వాడ్ తెలిపారు. మంగళవారం రోజున డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్దిదారులకు రేషన్ స్లిప్పులు పంపిణి చేశారు. సమావేశంలో విలాస్ గైక్వాడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలలో పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ లు మంజూరు కావడం తో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి గ్రామ స్థాయిలలో పేదలకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు కాకపోవడం తో ప్రజలకు అనేక ఇబ్బందులు పలు సమస్యలు ఏర్పడటం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తూ అన్ని వర్గాల వారికి సహాయత సహకారం అందిస్తున్నారని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు రాకతో నియోజక వర్గం అభివృద్ధి తో పాటు పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు నూతన రేషన్ కార్డులు మంజూరు కాకా పోవడం గత ప్రభుత్వం యొక్క పాలనకు నిదర్శనం అనీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా పేదలకు అత్యవసరామగు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం తో పాటు ప్రతి గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మంజూరు చేయడం తో ప్రజలు ఇంటి నిర్మాణాలలో నిమగ్నమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమం లో శశాంక్ పటేల్, నాగేష్ పటేల్, విలాస్ గైక్వాడ్, మాజీ ఎంపీటీసి బాలాజీ పటేల్ గ్రామస్థులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మద్నూర్ /జూలై 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్లను గ్రామ పంచాయతీ సెక్రెటరీ హరీష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శిలించారు. మంగళవారం రోజున గ్రామంలో బెస్మిట్ వరకు నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారి యొక్క వివరాలను ఆన్లైన్ లో నమోదు చేశారు. నిర్మాణాలు ఏ విధంగా నిర్వహించడం జరుగుతుంది పర్శిలించారు. బెస్మిట్ వరకు నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారుల యొక్క ఫోటోలను తీసుకోవడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారేపల్లి వార్ గంగారాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నీరు పేద వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం తో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. కొన్ని కుటుంబాలకు ఇండ్లు సరిపోక, కొందరు ఇండ్లు లేక కిరాయ ఇంట్లో ఉండటం, కొందరు టిన్లు వేసుకొని గృహలలో ఉండటం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం తో లబ్ధిదారులు సంతోష వ్యక్త పర్చడం జరుగుతుంది. హమ్మయ్య కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని సంతోషంగా ఇండ్లను నిర్మించుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ హరీష్ కుమార్ , కారోబారి మారొతి, గ్రామస్తులు అశోక్ పటేల్ జంషెడ్ వార్, సాయి బాబా కామటే వార్, తురాబ్ ఖాన్, డాక్టర్ హన్మాండ్లు, జాఫర్, శ్రావణ్ మేస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కార్యవర్గం ఏన్నిక



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 29:

మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కార్యవర్గంను మండల కేంద్రంలో మంగళవారం ఎన్నుకు న్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా వై.కుమార్ గౌడ్ వ్యవహరిస్తుండగా, మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యకుడిగా ఇట్టబోయిన వెంకటేష్, ఉపాధ్యకుడిగా సిహెచ్.ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా యం.రమేష్, కోశాధికారిగా గందె ప్రదీప్, ఆర్గనైజర్ గా యం.కిషోర్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యం.నాగమౌళి. కొన్నె సతీష్, యం.సాంబ, ప్రశాంత్, రాజు, రహీం, గడెం శరత్, మహేష్, శ్రీధర్, సోమరాజ్, మల్లేష్, అరుణ్, కొయ్యడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం



ఓదెల/ పెద్దపల్లి జూలై 29(అక్షరం న్యూస్)

ఓదెల విద్య వనరుల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఎంఈఓ వై రమేష్ అధ్యక్షతతో నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల యుడైస్ నమోదు మరియు ఎఫ్. ఆర్. ఎస్. ఇతర మరియు ఇతర ఆన్లైన్ ఆక్టివిటీస్ మరియు ఆన్ గోయింగ్ యాక్టివిటీస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అదేవిధంగా పాఠశాలల యొక్క విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు అయ్యేవిధంగా చూడాలని నేనే పద్యంలో వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు తెలియజేశారు పాఠశాలల్లో పని చేస్తున్న స్కావెంజర్లకు జీతాలు మరియు మధ్యాహ్న భోజనం తదితర అంశాలు ప్రస్తావించారు పాఠశాలల్లో నిర్వహించవలసిన రికార్డులు రిజిస్టర్లు , ఏ. ఏ.పీ. సి. లో భాగంగా పాఠశాల వసతులు మెరుగుపరచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై రమేష్ పోత్కాపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య గారు, ఓదెల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , సీఆర్పీలు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు పేరు అడవి తండ్రి పేరు అడవి

- రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎమ్మెస్ నెంబర్ 94 ఇచ్చిన తొలగించని జిల్లా కలెక్టర్
- నారాయణపురం రైతుల గోస ఇంకా తీర్చరా కలెక్టర్
- 500 ఎకరాల వరకు రైతు పేరు అడవి తండ్రి పేరు అడవిగా ఉండడం విశేషం
- ఎంజాయ్ మెంట్ సర్వే రిపోర్ట్ రిలీజ్ చేయకుండా మళ్ళీ దరఖాస్తులు ఎలా.?
- ఎంజాయ్ మెంట్ సర్వే లేకుండా 120 ఎకరాల భూమికి గతంలో పట్టాలు జారీ చేశారు వాటిని రద్దుచేసి వెంటనే ఎంజాయ్ మెంట్ సర్వే రిపోర్ట్ ప్రకారం రైతులందరికీ పట్టాలు అందించాలి
- టిఎం 33 మాడ్యూల్లో 2022 సంవత్సరం నుంచి నేటి వరకు 145 దరఖాస్తులు పెండింగ్
- ఇంకెంత కాలం ఈ సాగ దీత.?
- రైతుల కోసం తహసిల్దార్లతో నారాయణపురం గ్రామంలో స్పెషల్ గా ఏర్పాటు చేసిన క్యాంపులో ఎంజాయ్ మెంట్ సర్వే రిపోర్ట్ రిలీజ్ చేయకుండా మళ్ళీ దరఖాస్తులు ఎలా అని నిలదీసిన రైతులు



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 29/అక్షరం న్యూస్**

నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు గత 60 సంవత్సరాలుగా తాతల తండ్రుల కాలం నుంచి వస్తున్న వ్యవసాయ భూమిలో గత 2018 సంవత్సరంలో ధరణి వచ్చిన అనంతరం మా యొక్క పట్టాదారు పాసు పుస్తకాలలో రైతు పేరు బదులు అడవి తండ్రి పేరుగా కూడా అడవి అని నమోదై రికార్డులలో కావడంతో గత ఏడు సంవత్సరాల నుండి మా గ్రామ వ్యవసాయ భూమి పట్టా పాస్ పుస్తక దారులందరం పలుమార్లు కిందిస్థాయి తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి,రెవిన్యూ అదనపు కలెక్టర్లకు, జిల్లా కలెక్టర్లకు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రికి, జిల్లా ఇన్చార్జి మంత్రులకు,ఆఖరకు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ముఖ్యమంత్రి వరకు కూడా ఎన్నో దరఖాస్తులు ఇచ్చి ధర్నాలు చేసిన నేటికీ ఉపయోగం లేకుండా పోయింది.తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ స్వయంగా జీవో విడుదల చేసినప్పటికీ జిల్లా కలెక్టర్ సరిగా స్పందించక పోవడంతో నేటికీ హరిగోస పడుతూ కార్యాలయాల చుట్టూ పదే పదే తిరుగుతున్న ఉపయోగం లేకుండా పోతుంది. మా తోటి రైతులకు రైతు బీమా రైతు బంధు వంటి ఎన్నో పథకాలు అమల్లోకి వచ్చినా కూడా మాకు కనీసం కద చూసుకునే పరిస్థితి లేకుండా పోయింది.కేంద్ర ప్రభుత్వ పథకాలు కిసాన్ యోజన పథకం కింద కూడా ఎటువంటి లబ్ధి పొందకుండా గత ఏడు సంవత్సరాల నుంచి అన్ని విధాలా నష్టపోయి ఉన్నాము.అధికారులని ఎన్నిసార్లు కలిసినప్పటికీ హామీలు ఇస్తున్నారు తప్ప అమలు కావడం లేదు. పేదల ప్రభుత్వం పేదల ప్రభుత్వం అంటూ రాజకీయ నాయకులు పబ్బం గడుపుకుంటున్నారు తప్ప మా సమస్యకు పరిష్కారం ఎన్నడు. ఈరోజు మా గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి రెవిన్యూ సదస్సులో ఎంజాయ్ మెంట్ సర్వే చేసినప్పటికీ ఎటువంటి సర్వే రిపోర్ట్ బయట పెట్టకుండా మాకు ఉండబడినటువంటి భూమి కంటే తక్కువగా నమోదయి ఉందా ఎక్కువగా నమోదయి ఉందా తెలవకుండా మేము ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో అర్థం కాకుండా నామమాత్రంగానే అధికారులను పంపించి దరఖాస్తు చేసుకోమనడం సబబు కాదని వెంటనే ఉన్నతాధికారుల స్పందించి ఎంజాయ్మెంట్ చేసిన సర్వే రికార్డును మొత్తం పేపర్ స్టేట్మెంట్ ద్వారా ప్రచురితం చేసి గతంలో 120 ఎకరాల భూమి ఎంజాయ్మెంట్ సర్వే లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు విడుదల చేసినటువంటి పాస్ పుస్తకాల ను రద్దుచేసి దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ నూతన పట్టా పాస్ పుస్తకాలు ఈ భూభారత ద్వారానైనా మాకు అందించాలని వేడుకుంటున్నాం.

# వరినారు ధ్వంసం.....రైతు కుటుంబంపై హత్యాయత్నం!





బాధిత రైతు కుటుంబానికి అండగా నిల్చిన గ్రామస్థులుఓ జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 29: అశ్వరావుపల్లి గ్రామ శివారులో ఉన్న తన వ్యవసాయ పంట పొలంలో వరి నారు తీసి కూలీలతో నాటు వేయిస్తున్న క్రమంలో ఇదే గ్రామానికి చెందిన పొట్లపల్లి కళాధర్ రావు తీసుక వచ్చిన కిరాయి దుండగులు మంగళవారం వరినారును ధ్వంసం చేయడంతో పాటు తమ కుటుంబ సభ్యులపై హత్యాయత్నానికి పాల్పడారని భాదిత రైతు మండల ఎల్లయ్య ఆరోపించారు. ఈ మేరకు పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతు మండల ఎల్లయ్య మాట్లాడుతూ ఆశ్వరావుపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 216లో కళాదర్ రావు వ్యవసాయ భూమి ఉంది, సర్వే నెంబర్ 217లో తనకున్న భూమి తనదేనని కళాధర్ రావు వాదించగా, రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేస్తే తనదేనని తేల్చి చెప్పిన వినకుండా తన భూమిని ఆక్రమించుకోవడానికి తరచూ ప్రయత్నిస్తూ భయభ్రాంతులకు గురి చేసు న్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకున్న వ్యవసాయ భూమిలో వరినారు పోశానని, వరి వారు తీసి కూలీలతో మూడు ఎక రాలలో నాటు వేయిస్తుండగా, మంగళవారం తన వ్యవసాయ భూమి పక్కన ఉన్న కళాదర్ రావు కొందరు కిరాయి దుండగులను తన పంట పొలం వద్దకు తీసుక వచ్చి నాటు వేయకుండా అడ్డుకున్నారు. అంతటితో ఆగకుండ వరినారును ఇష్టారీతిన కిరాయి దుండగులు కాళ్లతో తొక్కించి ధ్వంసం చేసి తన కుటుంబ సభ్యులపై హత్యాయత్నానికి ప్రయత్నించారు. దీంతో మా కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురై 100 కు ఫోన్ చేయడంతో పాటు గ్రామస్థులకు సైతం ఫోన్ ద్వారా ఇక్కడ జరుగుతున్న విషయాన్ని తెలుపగా, అటు పోలీసులు ఇటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పొలం రావడంతో కళాధర్ రావు అతని బార్య కిరాయి దుండగులు అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు

# అగ్రోస్ రైతు సేవ కేంద్రం ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 29: మండల కేంద్రంలోని అగ్రోస్ రైతు సేవ కేంద్రం ఫర్టిలైజర్ షాపులను అడిషనల్ కలెక్టర్రో రోహిత్ సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడ తూ యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఫోన్ నెంబర్లతో సహా రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని, యూరియా సాక్కు వ్యవసాయేతర అవసరాలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి అందోళనకు గురికావద్దని సూచించారు. అనంతరం షాపు లైసెన్స్, స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్, రైతులకు ఇప్పటి వరకు అమ్మిన ఎరువుల వివరాలను నిశితంగా పరిశీలించారు. కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఏడిఏ వసంత సుగుణ, మండల వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడవసారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాబీర్ పాషా కు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 29 జూలై /అక్షరం న్యూస్:

రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి కార్యాలయంలో ఈరోజు ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని సుఖశాంతులతో శాంతి శ్రేయస్సుతో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు సన్మాన కార్యక్రమంలో ఇక్బాల్ ఖురేషి,ఎండి అమీర్ ఖాద్రి, అబ్దుల్ రబ్, ఎండి ఖమర్, వెంకయ్య,ఆబిద్ హుస్సేన్, రంజాన్ అలీ, సలీం,ఎల్ఐసి సిరాజ్, జావిద్, బాబు జాని ఖాన్, ఉర్దూగర్ షరీఫ్, ప్రెస్ జమీల్, శ్రీనివాస్ రెడ్డి, ఎండి మౌలానా, రుక్కుద్దీన్, కాశి విశ్వనాథం, 22 వార్డు ఎండి యాకూబ్,22 వార్డు ఇర్ఫాన్,శమ్యుద్దీన్,మోహిన్, ఎండి జమాల్, యాకోబ్ ఖాద్రి,హమీద్, జహీర్, ముస్లిం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

# గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 29 అక్షరం న్యూస్బీ

గడువు లోగా రామగుండం నియోజకవర్గం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలనీ లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నగర కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ సంప్ నిర్మాణ పనులు పూర్తి చేసి శుక్రవారం నాటికి త్రాగునీటి సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులను ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో జరిగే రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పనుల నేపథ్యంలో అవసరమైన త్రాగు నీటి పైప్ లైన్ షిఫ్టింగ్ పనులు వీలైన ప్రాంతంలో ప్రారంభించాలని అన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులు పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా పనులను ఒకసారి పరిశీలించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎంపిక చేసిన స్థలాలలో పనులు ప్రారంభం కావాలని అన్నారు.

ఈ సమావేశంలో ఆర్ %డ% బి ఈఈ భావ్ సింగ్, ఈ ఈ ఇంట్రా శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహావతార్ నరసింహ అద్భుతం

**చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్**





ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని  ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.

## వార్నర్‌కు బాహుబలి కిరీటం




డేవిడ్ వార్నర్.. క్రికెట్ అభిమానులకే కాదు.. సినీప్రియులకు ఎంతో ఇష్టమైన వ్యక్తి.  తెలుగు సినిమా పాటలకు తనదైన ÷-టసైల్‌లో డ్యాన్స్ వేస్తూ అలరిస్తుంటారు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు కూడా అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడీ క్రికెటర్‌కు మన దర్శకధీరుడు రాజమౌళి 'బాహుబలి' కిరీటాన్ని పంపనున్నారు. ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి'.  ఈ చిత్రం విడుదలై 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్స్‌ను తాజాగా మరోసారి పంచుకున్నారు. 'కిరీటం ఉన్న ఫొటో బాగుందా? లేని పిక్ నచ్చిందా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి రిప్లై ఇచ్చారు. హాయ్ డేవిడ్.. మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. నేను ఈ కిరీటాన్ని పంపుతున్నానని అన్నారు. దానికోసం ఎదురుచూస్తుంటానని క్రికెటర్ చెప్పారు. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని టీమ్ మరో కామెంట్ పెట్టింది. దీనికి వార్నర్ ఓకే అంటూ థంబ్ పెట్టారు. రెండు భాగాలుగా అలరించిన ఈ బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఒకే పార్ట్‌గా రానుంది. 'బాహుబలి: ది ఎపిక్  పేరుతో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానున్న విషయం తెలిసిందే.

## సతీలీలావతిగా లావణ్య త్రిపాఠి



లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ-జర్‌ను టీ-మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# పిచ్ క్యూరేటర్‌తో కోచ్ గంభీర్ వాగ్వాదం



టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, లండన్‌లోని ఓవల్ స్టేడియం పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. 'కేవలం ఇక్కడ నువ్వు ఓ మైదాన సిబ్బంది మాత్రమే. టీమ్ఇండియాకు నువ్వేం చెప్పాల్సిన అవసరం లేదు. ఏం చేయాలో మాకు తెలుసు. కావాలంటే మీ అధికారులకు ఫిర్యాదు చేస్కో' అంటూ గంభీర్ అతడిని తీవ్రంగా హెచ్చరించినట్లు వీడియోలో కనిపిస్తోంది. అయితే, వారిద్దరి మధ్య వాగ్వాదానికి గల కారణం మాత్రం స్పష్టంగా తెలియలేదు. తెందూల్కర్ - అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్ఇండియా, ఇంగ్లాండ్‌ల మధ్య జులై 31 నుంచి చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈ క్రమంలోనే ట్రెయినింగ్ సెషన్‌లో భాగంగా జట్టు ఆటగాళ్లతో గంభీర్ నెట్స్‌లో సాధన చేయిస్తున్నాడు. ఇంతలో క్యూరేటర్? లీ ఫోర్టిస్ అక్కడికి చేరుకొని ఏదో విషయం చెప్పాడు. ఇదే వారిద్దరి మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. మాటామాటా పెరగడంతో భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కలగజేసుకొని క్యూరేటర్ లీ ఫోర్టిస్?ను కాస్త దూరంగా తీసుకుకొని వెళ్లిపోయినా, వారిద్దరి మధ్య వాగ్వాదం కాసేపు కొనసాగింది. కాగా, ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్? మీడియాలో వైరల్‌గా మారింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉండగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో చివరి టెస్టులో విజయం సాధించి సిరీస్‌ను డ్రాగా ముగించాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అంతకుముం దు లండన్?లోని భారత హైకమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో టీమ్?ఇండియా కోచ్ గంభీర్, క్రికెటర్లు, ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన బ్రిటన్ ఎంపీలు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గంభీర్ ఇప్పటికే టెస్టు సిరీస్?లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్?పై ఆఖరి మ్యాచ్?లో గెలిచి సిరీస్?ను సమం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశాడు"భారత్- ఇంగ్లాండ్ మధ్య చరిత్ర ఉంది. అందుకే ఇంగ్లాండ్?లో భారత్ జట్టు పర్యటించినప్పుడు ఎల్లప్పుడూ సవాల్?గా ఉంటుంది. మేము యూకే పర్యటించినప్పుడల్లా మంచి మద్దతు లభిస్తుంది. ఈ గౌరవాన్ని ఎప్పటికీ మర్చిపోం. ఈ పర్యటనలోని ప్రతి అంశాన్ని గుర్తుంచుకుంటాం. దేనినీ తేలికగా తీసుకోం. గత ఐదు వారాలు రెండు దేశాలకు ఉత్తేజమైన క్షణాలు. ఈ సిరీస్?లోని క్రికెట్ క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు.కాగా, భారత్‌తో నాలుగో టెస్టులో చివరి రోజు మాండేటరీ ఓవర్లు ఆరంభం కావడానికి ముందు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ డ్రా కోసం ప్రతిపాదించినా భారత బ్యాటర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అంగీకరించలేదు. దీంతో ఇంగ్లిష్ ఆటగాళ్లు భారత బ్యాటర్లతో అమర్యాదకరంగా వ్యవహరించడం పెద్ద చర్చకే దారి తీసింది.

## ఇంగ్లాండ్ పర్యటన సవాలేగానే భావిస్తాం

**టీమ్?ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్**



ఇంగ్లాండ్ పర్యటన భారత్?కు ఎల్లప్పుడూ సవాలుతో కూడుకుని ఉంటుందని టీమ్?ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. అయితే ప్రస్తుతం జరుగుతున్న టెస్టు సిరీస్?లో క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని కొనియాడాడు. తాము ఇంగ్లాండ్?లో పర్యటించినప్పుడల్లా విశేషమైన మద్దతు లభిస్తోందని తెలిపాడు. మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసిన సందర్భంగా భారత హైకమిషన్ లండన్?లోని ఇండియా హౌస్?లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో గంభీర్ వ్యాఖ్యలు చేశాడు."భారత్- ఇంగ్లాండ్ మధ్య చరిత్ర ఉంది. అందుకే ఇంగ్లాండ్?లో భారత్ జట్టు పర్యటించినప్పుడు ఎల్లప్పుడూ సవాల్?గా ఉంటుంది. మేము యూకే పర్యటించినప్పుడల్లా మంచి మద్దతు లభిస్తుంది. ఈ గౌరవాన్ని ఎప్పటికీ మర్చిపోం. ఈ పర్యటనలోని ప్రతి అంశాన్ని గుర్తుంచుకుంటాం. దేనినీ తేలికగా తీసుకోం. గత ఐదు వారాలు రెండు దేశాలకు ఉత్తేజమైన క్షణాలు. ఈ సిరీస్?లోని క్రికెట్ క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు.లండన్?లోని భారత హైకమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో టీమ్?ఇండియా కోచ్ గంభీర్, క్రికెటర్లు, ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన బ్రిటన్ ఎంపీలు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో గంభీర్ ప్రసంగించాడు. ఇప్పటికే టెస్టు సిరీస్?లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్?పై ఆఖరి మ్యాచ్?లో గెలిచి సిరీస్?ను సమం చేయాలని ఆయన అభిప్రాయపడ్డాడు. ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్?లో టీమ్ ఇండియా చూపించిన పోరాట స్ఫూర్తి అద్భుతమని యూకేలోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి తెలిపారు. భారత ఆటగాళ్ల స్ఫూర్తి దేశంలోని అసమానతలను ఎదుర్కోవాలనే సంకల్పానికి సరైన ప్రతిబింబంగా అభివర్ణించారు. "ఇది గొప్ప సిరీస్. మంచి స్ఫూర్తితో ఆడారు. కానీ అన్నింటికంటే ఉత్తమమైన విషయం ఏమిటంటే అసలైన టెస్ట్ క్రికెట్?ను ఈ సిరీస్?లో చూశాం. ఐదు రోజుల పాటు మ్యాచ్?లు చూశాం. టీమ్ ఇండియా ఈ సిరీస్?లో నైపుణ్యాన్ని ప్రదర్శించింది. చివరి టెస్ట్?లో ఏమి జరిగినా ఫర్వాలేదు. టీమ్?ఇండియాను చూసి గర్వపడుతున్నాం." అని దొరైస్వామి పేర్కొన్నారు.

# టీమిండియా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించింది


**2-2తో సిరీస్ ను సమం చేస్తాం**

**ధీమా వ్యక్తం చేసిన కోచ్ గౌతం గంభీర్**



ఇంగ్లాండ్ తో ఈనెల 31 నుంచి లండన్ లోని ద ఓవల్ మైదానంలో జరిగే ఐదో టెస్టు కోసం టీమిండియా ప్లేయింగ్ లెవన్ గురించి చర్చ నడుస్తోంది. ముఖ్యంగా జట్టులో స్టార్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడతాడా..?  లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. నిజానికి ఈ టెస్టు ప్రారంభానికి ముందే బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడతాడాని టీమ్ మేనేజ్మెంట్ ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండో టెస్టులో పెవలియన్ కు పరిమితమయ్యాడు. మూడు, నాలుగు టెస్టులో తను ఆడాడు. దీంతో తనకు కేటాయించిన మూడు టెస్టులు ముగిశాయి. అయితే జట్టు ప్రాధాన్యత రిత్యా ఐదో టెస్టులో తను ఆడతాడా... లేదా అన్న దానిపై జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం జట్టులో పేసర్లంతా ఫిట్ గా ఉన్నారని, అయితే బుమ్రా ఆడటంపై మాత్రం నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సిరీస్ లో మూడు టెస్టులే ఆడినప్పటికీ, బుమ్రా మాత్రం అదరగొట్టాడు. టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ఇప్పటివరకు 14 వికెట్లను కేవలం 26 సగటుతో మాత్రమే తీశాడు. ఇందులో రెండుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన ఉండటం విశేషం. ప్రత్యర్థి జట్టు కూడా బుమ్రా బౌలింగ్ ను ఆచితూచి ఆడుతుండగా, మిగతా వారిపైన మాత్ర విరుచుకుపడుతుంది. ఐదో టెస్టుకు సంబంధించి గంభీర్ మాట్లాడుతూ.. తమ జట్లు అనుభవ రహితంగా ఉందని, అయినప్పటికీ గొప్ప పోరాట పటిమ ప్రదర్శించిందని కొనియాడాడు. ఇదే స్ఫూర్తితో ఐదో టెస్టును గెలిచి, 2-2తో సిరీస్ ను సమం చేస్తామని ధీమా వ్యక్తం చేశాడు.గంభీర్ మాటలను బట్టి, ప్లేయింగ్ లెవన్ లో మార్పులు తప్పేలా కనిపించేటట్లు లేదు. బుమ్రా, మహ్మద్ సిరాజ్ తమంతట తాము తప్పుకుంటే తప్పా, వారు ప్లేయింగ్ లెవన్ లో ఆడతారు. ఒకవేళ ఈ ఇద్దరిలో ఎవరు ఆడకపోయినా, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది.  మూడో పేసర్ గా విఫలమైన అన్షుల్ కాంబోజ్ ను తప్పించి, అతని స్థానంలో ఆకాశ్ దీప్ ను ఆడించవచ్చు. బ్యాటింగ్ లైనప్ లో ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఆడతారు. మూడోస్తానంలో సాయి సుదర్శన్ కు మరో ఛాన్స్ దక్కుతుంది. నెం.4లో కెప్టెన్ శుభమాన్ గిల్ ఆడతాడు. గాయంతో రిషభ్ పంత్ దూరం కావడంతో అతని స్తానంలో ధ్రువ్ జురెల్ ఆడటం ఖాయంగా మారింది. అయితే తను ఏడో నెంబర్లో బ్యాటింగ్ చేసే అవకాశముంది. దీంతో ఐదు, ఆరు స్తానాల్లో వరుసగా వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను ఆడించే చాన్స్ ఉంది. ఒకవేళ వికెట్ స్పిన్ కు అనుకూలిస్తే శార్దూల్ ఠాకూర్ స్తానంలో కుల్దీప్ యాదవ్ ను ఆడించొచ్చు. ఏదేమైనా పిచ్ పరిస్థితి, ఆటగాళ్ల లభ్యతను బట్టి టీమిండియా మేనేజ్ మెంట్ ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# కింగ్డమ్ నుంచి రగిలే రగిలే లిరికల్ సాంగ్ విడుదల







### తమిళంలో వాయిస్ ఓవర్ ఇచ్చిన సూర్య

విజయ్ దేవరకొండ ప్రధానపాత్రలో రానున్న 'కింగ్డమ్' గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కింది. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా 'రగిలే రగిలే' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు 'మృత్యువు జడిసేలా.. శత్రువు బెదిరేలా..పద పద..' అనే పవర్‌ఫుల్ లిరిక్స్‌ను కృష్ణకాంత్ రాయగా.. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. ఈసందర్భంగా చెన్నైలో ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు-చేశారు. అందులో విజయ్ మాట్లాడుతూ హీరో సూర్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీ-జర్‌కు వాయిస్ ఓవర్ ఇస్తారా అని అడగ్గానే అంగీకరించారని తెలిపారు. కింగ్డమ్' కథ అనుకోగానే దీన్ని తమిళంలో కూడా కచ్చితంగా విడుదల చేయాలని భావించాం. ఈ సినిమా విడుదలకు ముందు ముఖ్యంగా ఇద్దరికి కృతజ్ఞతలు చెప్పాలి. వారిలో ఒకరు హీరో సూర్య. నాకు మొహమాటం ఎక్కువ. ఎవరిని సాయం అడగలేను. 'కింగ్డమ్' తమిళ టీజర్‌కు సూర్య వాయిస్ ఇస్తే బాగుంటుందని దర్శకుడు తెలిపారు. నేను ఈ మాట అడగ్గానే సూర్య ఓకే చెప్పారు. ఆయన పవర్‌ఫుల్ వాయిస్ టీజర్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చేసింది. థాంక్యూ సూర్య అన్న అని అన్నారు. ఇక రెండో వ్యక్తి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్.. అతడు ఈ సినిమాకు ప్రాణం పెట్టాడు. ఇప్పటికీ దీని పనుల్లోనే బిజీగా ఉన్నాడు. అతడిని కిడ్నాప్ చేసి నాతోపాటే ఉంచుకోవాలని ఉంది. ఈ సినిమా విషయంలో నేను చెప్పిన అప్‌డేట్స్ కంటే అనిరుధ్ చెప్పినవే వైరల్ అయ్యాయి. ఇటీ-వల జరిగిన ఈవెంట్‌లో కూడా ఈ చిత్రం మా అందరికీ మైల్‌స్టోన్ అవుతుందని అనిరుధ్ చెప్పాడు. ఆ మాటనే ఎంతోమంది షేర్ చేశారు. మరో రెండు రోజుల్లో 'కింగ్డమ్' మీ ముందుకురానుంది. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అని తెలిపారు.

## చందమామల కథ స్ఫూర్తితో విశ్వంభర




చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'కి సంబంధించిన ఆసక్తికర విషయాల కోసం చిరు అభిమానులతో పాటు- సినీప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా చిత్ర దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని సంగతులు పంచుకున్నారు. దీని టీజర్ విడుదలయ్యాక 'అవతార్'కు కాపీ అంటూ వచ్చిన ట్రోల్స్‌పై మాట్లాడారు. టీజర్ నాకు నచ్చింది కాబట్టి నేను రిలీజ్ చేశాను. అందులో కనిపించిన పాప కాస్ట్యూమ్‌ను చూసి అందరూ నేను అవతార్ సినిమా కాపీ చేసి దాన్ని రూపొందించానని అన్నారు. టీజర్‌లో కనిపించిన కొండలు,ఆ పాప చెవులు చూసి అలా భావించారు. కానీ, కొండలను 'అవతార్' కంటే ముందు ఎన్నో సినిమాల్లో చూపించారు. ఇక చెవులు కూడా పెద్దగా ఉండడం గతంలో చాలా సినిమాల్లోని పాత్రల్లో చూపారు. నేను చందమామ కథలు చూసి స్ఫూర్తి పొంది అలా కాస్ట్యూమ్ డిజైన్ చేయించాను. అవతార్ చూసి కాపీ కొట్టాననే బదులు ఈ కథలను చూసి కాపీ కొట్టాను అంటే చాలా ఆనందించేవాడిని. చందమామ కథల్లో జ్వాలాదీపం అనే సిరీస్ ఉంటుంది. అందులో ఉన్నవే అవతార్‌లో చూపించారని అన్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్స్ ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. మెయిన్ హీరోయిన్ త్రిష, సెకండ్ లీడ్ ఆషిక వాళ్లిద్దరు మాత్రమే ఉన్నారు. విడిగా నటీమణులు కొన్ని పాత్రల్లో కనిపిస్తారు. స్క్రీన్‌పై వీళ్లందరూ చాలా ఫ్రెష్‌గా ఉంటారు. వీఎఫ్ఎక్స్ వర్క్ కారణంగానే దీని విడుదల ఆలస్యమవుతుంది. ఇక ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు.

## ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి




పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని -క్లైమాక్స్ పూర్తయినట్లు- తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మెరుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



## తరుణ్‌కు హిట్ ఇచ్చిన నువ్వులేక నేను లేను..

2002లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అందమైన కుటుంబ ప్రేమకథ చిత్రం 'నువ్వు లేక నేను లేను'. హీరో తరుణ్ కు మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా ఇది. కానీ ఈ సినిమాలో అసలు మొదటగా మహేశ్ బాబు తో చేయాలనుకున్న విషయం ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ సినిమాకి దర్శకత్వం వహించిన కాశీ విశ్వనాథ్ ఒక ఇంటర్వ్యూలో ఈ ఆసక్తికర విషయం వెల్లడించారు.. సినిమా స్క్రిప్ట్ రెడీ అయిన తర్వాత, నిర్మాత సురేష్ బాబు ఈ కథను మహేశ్ బాబుతో చేద్దామా? అని అడిగారు. దానికి కాశీ విశ్వనాథ్ స్పందిస్తూ - 'మహేశ్ తో సినిమా అంటే ఇంకా ఆలస్యం అవుతుంది. ఆయన డేట్స్ కోసం పెద్ద లైన్ ఉంటుంది. ఇప్పటికే నాకు ఆలస్యమైంది. ఇదే తరుణ్‌కు బాగా సరిపోతుందని చెప్పారు. అలా చివరికి మహేశ్ బాబు అవకాశాన్ని వదిలివేయడంతో తరుణ్ ఛాన్స్ దక్కించుకున్నాడు. ఈ చిత్రం విడుదలై మంచి విజయాన్ని సాధించడంతో పాటు-, ఆయన కెరీర్‌కు మరో మైలురాయిగా నిలిచింది' అని తెలిపారు.. ఒక కథ, ఒక నిర్ణయం.. నటుడి భవిష్యత్తునే మార్చేస్తుంది అనడానికి ఇదే నిదర్శనం.

## విజయవాడ వేదికగా 10న వార్-2 ప్రీరిలీజ్ వేడుక




యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ కు గట్టిగా రెండు వారాలు ఉంది. ఇద్దరు బడా స్టార్స్ ఉన్న సినిమాకు ప్రస్తుతం ఉన్నబజ్ సరిపోదు. అందుకే తెలుగు హక్కులు దక్కించుకున్న నిర్మాత కమ్ డిస్ట్రిబ్యూటర్ వార్ 2 కోసం భారీ ఎ÷-లానింగ్ రెడీ చేస్తున్నాడు. అందులో భాగంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. కానీ ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ తో సెన్సేషన్ క్రియేట్ చేయాలనీ నాగవంశీ వ్యూహ రచన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో విజయవాడ లో ఆగస్టు 10న వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించనున్నారు. నిన్న, మొన్నటి వరకు కేవలం ఊహాగానాలు వినిపించగా ఇప్పుడు అక్కడే ఫిక్స్ చేసినట్లు- తెలుస్తోంది. ఈ వేడుకకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో పాటు- బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కూడా హాజరుబోతున్నారట. అదే జరిగితే వార్ 2 ఈవెంట్ హిస్టారీ క్రియేట్ చేయడం ఖాయం.

## టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న జడేజా

రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి.ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు. 2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609